teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 02 | సంచిక : 345 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | గురువారం | 28 మార్చి 2024 | పేజీలు : 08 | వెల ‹ 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.



## కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కరువు రాలేదు

### బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ బ్యూరో, మార్చి 27 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కరువు రాలేదని రాష్ట్ర రోడ్డు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ వర్షపాతంపై రాజకీయం చేస్తుందని, మాజీ మంత్రి

మిగతా 2 లో

## ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేసీఆర్ ఏ1, కేటీఆర్ ఏ2

### బీఆర్ఎస్ నేతలపై సంచలన ఆరోపణలు చేసిన కాంగ్రెస్ నేత మధుయాష్కీ గౌడ్



2

## కొండా మురళీ ఫోన్‌ను ట్యాప్ చేశారని ఆరోపణలు

### నిందితులను వదిలిపెట్టబోము : మంత్రి కొండా సురేఖ



2




# సూర్యాపేటలో కదం తొక్కిన జర్నలిస్టులు

### ఐఎంఏ చేసిన ప్రకటనపై జర్నలిస్టులు ఆగ్రహం

- డాక్టర్ ల వైఖరికి నిరసనగా జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీ
- అనుచిత వ్యాఖ్యలు చేసిన వారు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్
- జర్నలిస్టుల జోలికి వస్తే సహించేది లేదు
- జర్నలిస్టుల ఐక్య కార్యాచరణ సమితి కమిటీ
- జిల్లా అదనపు కలెక్టర్ కు వినతి పత్రం అందించిన జర్నలిస్టులు

సూర్యాపేట ప్రతినిధి, మార్చి 27 (తీన్మార్ న్యూస్): సమాజంలో జర్నలిస్టుల పాత్ర చాలా కీలకమైనదని, అలాంటి జర్నలిస్టులను అసభ్య పదజాలంతో దూషించడం తగదని పలు జర్నలిస్టు సంఘాల నాయకులు పేర్కొన్నారు. జర్నలిస్టులను కించపరిచేలా (ఐఎంఏ) ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పేరుతో సోషల్ మీడియాలో ప్రెస్ నోట్ రిలీజ్ చేయడాన్ని నిరసిస్తూ సూర్యాపేట జర్నలిస్టులు యూనియన్లకు అతీతంగా ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో సూర్యాపేట పట్టణంలోని వాణిజ్య భవన్ సెంటర్ నుండి కలెక్టరేట్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు మధుబాబు హాస్పిటల్ పై తనిఖీలు నిర్వహించగా తమ బాధ్యతగా ఆయా పత్రికలు, టీవీ చానల్స్ వార్తను కవర్ చేశాయని, మరుసటి రోజు ఐఎంఏ పేరుతో సోషల్ మీడియాలో

మిగతా 2 లో

ఢిల్లీ హైకోర్టులో అరవింద్ కేజ్రీవాల్ కు

# చుక్కెదురు

### కేజ్రీవాల్ కు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించిన ఢిల్లీ హైకోర్టు




**ఢిల్లీ లిక్కర్ కేసులో అరెస్టయిన ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కు ఢిల్లీ హైకోర్టులో ఊరట లభించలేదు. ఈడీ తనను అరెస్టు చేయడాన్ని సవాల్ చేస్తూ ఆయన వేసిన పిటిషన్‌పై బుధవారం విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం ఆయనకు మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది.**

ఢిల్లీ, మార్చి 27 (తీన్మార్ న్యూస్): ఈ పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఇరువర్గాలకు చెందిన న్యాయవాదుల మధ్య వాడీవేడిగా వాదనలు కొనసాగాయి. అలాగే, కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు ఈడీ అధికారులకు నోటీసులు జారీ చేసింది. ఈ అంశంపై ఏప్రిల్ 2లోగా కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను ఏప్రిల్ 3కు వాయిదా వేసింది. ఈడీ తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు, కేజ్రీవాల్ తరఫున అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు. ఈడీ తనను అరెస్టు చేయడం ద్వారా మానవ హక్కుల్ని ఉల్లంఘించిందని కేజ్రీవాల్ పిటిషన్‌లో పేర్కొన్నారు. నేరాన్ని నిర్ధారించడంలో ఈడీ విఫలమైందన్న ఆయన విచారణ లేకుండా అరెస్టు చేయడం రాజకీయ ప్రేరేపితంగా కనిపిస్తోందని తెలిపారు. వెంటనే జైలు నుంచి విడుదల చేసి తనకు విధించిన రిమాండ్‌ను రద్దు చేయాలని కోరారు. ఈ పిటిషన్ విచారణ నేపథ్యంలో ఏఎస్‌జీ ఎస్వీరాజు స్పందిస్తూ పిటిషన్‌కు సంబంధించిన దస్త్రం తమకు నిన్ననే అందిందని అందువల్ల దీనిపై స్పందించేందుకు

మిగతా 2 లో



# సీతక్క ఆగ్రహం

### "ఏసీబీకి చిక్కిన" సబ్ రిజిస్ట్రార్‌తో సంబంధ ఆరోపణలపై విరుచుకుపడ్డ పంచాయతీ రాజ్ శాఖ మంత్రి

- గతంలో నా పిఎ తెలియకుండా పైరవీ చేస్తే వెంటనే తొలగించా
- ఎవరు ఎలాంటి వారనే విషయాలు జనాలకు తెలుసు
- తప్పుడు ప్రచారాలు చేస్తే నాశనం అయిపోతారంటూ శాపనార్థాలు
- ఛానళ్ళ,యూట్యూబ్ వ్యూస్ కోసం బురద జల్లతే బాగుపడరంటూ వాఖ్యలు

హైదరాబాద్, మార్చి 27 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు ఐన తర్వాత తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా దనసరి అనసూయ అలియాస్ సీతక్క బాధ్యతలను చేపట్టారు. వారికి ములుగు నియోజకవర్గంలోనే కాక తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వారి ఉన్నత సేవా కార్యక్రమాల ద్వారా ఏంతో గుర్తింపు ఉంది. అంతే కాక ప్రజా సేవలో ఉన్న.. సేవలందిస్తున్న వారెవరైనా సీతక్క గుర్తించడమే కాక ఆదరించే విషయం అందరికి తెలిసిన విషయమే.. ఈ సందర్భంలో తెలంగాణలో జరిగిన ఓ సంఘటన మంత్రి సీతక్క పై ఆరోపణలలో వెంటాడుతున్నది. ఇట్టి ఆరోపణలపై తాజాగా తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి

మిగతా 2 లో

# రూ.38 కోట్లకు పైగా జప్తు చేసిన లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు

### తెలంగాణలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలుతో తనిఖీలు

లోక్‌సభ ఎన్నికలు, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉపఎన్నికల షెడ్యూల్ ప్రకటన తర్వాత తెలంగాణలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో రూ.38 కోట్లకు పైగా విలువైన లెక్కల్లో చూపని నగదు, వస్తువులను లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు జప్తు చేశాయి.




తెలంగాణ బ్యూరో, మార్చి 27 (తీన్మార్ న్యూస్):మార్చి 18 నుంచి 24 వరకు రాష్ట్రవ్యాప్తంగా రూ.38,12,34,123 నగదు, మద్యం, బంగారం, వెండి, డ్రగ్స్, మాదక ద్రవ్యాలు, ఫ్రీబీలు, ఇతర విలువైన వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. 9.01 కోట్ల నగదుతో పాటు రూ.8.14 కోట్ల విలువైన బంగారం, వెండి, వజ్రాలు స్వాధీనం

మిగతా 2 లో

## నూతన హైకోర్టు నిర్మాణానికి సుప్రీంకోర్టు సీజే శంకుస్థాపన

- కింది కోర్టుల్లోనే కాదు హైకోర్టుల్లోనూ సౌకర్యాల కొరత ఉంది
- న్యాయ సేవలు మరింత చేరువయ్యేలా మార్పు రావాలి : సీజే



.. వివరాలు 2లో



## సీఎం రిలీఫ్ చెక్కులు కాజేత ఆరోపణలపై హరీశ్ కార్యాలయం ప్రకటన జారీ

### ఆరోపణల్లో నిజం లేదని స్పష్టం

.. వివరాలు 2లో



## విధులకు హాజరయ్యే సిబ్బంది బయోమెట్రిక్ లేకపోతే జీతం కట్

### వైద్యాధికారులను హెచ్చరించిన కలెక్టర్ కోయ శ్రీహర్ష

.. వివరాలు 2లో

# కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కరువు రాలేదు

**మొదటి పేజీ తరువాయి**

హరీష్ రావు వాస్తవానికి విరుద్ధంగా మాట్లాడుతున్నాడన్నారు. డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టిన వద్ద బీఆర్ఎస్ వాళ్ళు ఓట్లు అడగండని, ఇందిరమ్మ ఇండ్లు కట్టిన వద్ద తాము ఓట్లు అడుగుతాం అని పొన్నం ప్రభాకర్ ఎద్దేవా చేశారు. కేంద్రంతో సత్సంబంధాలతో ఉండి మనకు రావాల్సిన వాటాను తప్పకుండా తీసుకుంటామన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ వర్షపాతంపై రాజకీయం చేస్తుంది. మాజీ మంత్రి హరీష్ రావు వాస్తవానికి విరుద్ధంగా మాట్లాడుతున్నాడు. కాంగ్రెస్ వచ్చాక కరువు రాలేదు. డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టిన వద్ద బీఆర్ఎస్ వాళ్ళు ఓట్లు అడగండి, ఇందిరమ్మ ఇండ్లు కట్టిన వద్ద మేము ఓట్లు అడుగుతాం. రైతు బంధు అందరికీ ఇస్తాం. గతంలో రైతుబంధు మార్చ్ నెల వరకు ఇచ్చారు. రాష్ట్రం 7లక్షల కోట్ల అప్పుల్లో ఉంది. 40వేల కోట్ల బిల్లులు ఆగిపోయి ఉన్నాయి. రైతులపై మీకు చిత్త శుద్ధి ఉంటే రండి మీరు, మేము చేసిన వాస్తవాలు ప్రజలకు చెబుదాం. కేంద్రంతో సత్సంబంధాలతో ఉండి కేంద్రం నుండి రావాల్సిన వాటాను తప్పకుండా తీసుకుంటాం అని అన్నారు.

# ఢిల్లీ హైకోర్టులో అరవింద్ కేజ్రీవాల్ కు చుక్కెదురు

**మొదటి పేజీ తరువాయి**

మూడు వారాల సమయం కావాలని కోరారు. దీన్ని సింఘ్వీ తీవ్రంగా వ్యతిరేకించారు. ఈడీ అధికారులు ఆలస్యం చేసే వ్యూహాలను పన్నుతున్నారని ఆరోపించారు. మూడు వారాల గడువు అడగడం దారుణమని ఒక సిట్టింగ్ సీఎంను అరెస్టు చేసిన వారి ఉద్దేశమే భిన్నంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ ప్రచారానికి అంతరాయం కలిగించేందుకే కేజ్రీవాల్‌ను అరెస్టు చేశారన్న ఆప్ వాదనను సింఘ్వీ కోర్టు ముందుంచారు. మద్యం విధానం కేసులో ఈనెల 23న రాత్రి కేజ్రీవాల్ అరెస్టు కాగా ప్రస్తుతం ఆయన ఈడీ కస్టడీలో ఉన్నారు. ఈనెల 28 మధ్యాహ్నంతో ఈడీ కస్టడీ ముగినుండటంతో ఆయన్ను గురువారం రౌస్ అవెన్యూకోర్టులో హాజరుపరచనున్నారు. అయితే, ఈడీ అధికారులు ఆయనను మరికొన్ని రోజుల పాటు తమ కస్టడీకి కోరే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేసీఆర్ఏ1, కేటీఆర్ ఏ2

హైదరాబాద్, మార్చి 27 (తీన్మార్ న్యూస్): తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఏ1, ఏ2 ముద్దాయిలని మాజీ ఎంపీ, కాంగ్రెస్ నేత మధుయాష్కీ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. బీఆర్ఎస్ హయాంలో కానిస్టేబుల్ బదిలీ కావాలన్నా కేటీఆర్ గ్రీన్ సిగ్నల్ ఇస్తే చేసేవారని ఆయన అన్నారు. ఫోన్ ట్యాపింగ్‌కి ప్రధాన కారణం వారిద్దరే అని.. వారికీ జైలు శిక్ష పడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని విమర్శించారు. తిండి లేకుండా బతకవచ్చు గానీ స్వేచ్ఛ లేకుండా బతకలేం. మానవ హక్కులను కాలారాస్తూ ట్యాపింగ్ చేయడం క్షమించరాని నేరం. భువనగిరి నుంచి నన్ను పోటీ చేయాలని రాజగోపాల్ రెడ్డి కోరారు. నన్ను గెలిపించుకునే బాధ్యత తాను తీసుకుంటానని రాజగోపాల్ అంటున్నారు. నాకు పోటీ చేయడం ఇష్టం లేదని చెప్పా. స్వాతంత్ర్యానంతరం దొరలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వారంతా నక్సలిజం వైపు మళ్లారు. ఉమ్మడి రాష్ట్రంలో కమ్మ, రెడ్లు రాజ్యమేలారు. తెలంగాణ వచ్చిన తర్వాత రావులు రాజ్యం ఏలారు. కాంగ్రెస్ హయాంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సమాంతరంగా జరుగుతోంది అని మధుయాష్కీ అన్నారు.

# కొండా మురళీ ఫోన్‌ను ట్యాప్ చేశారని ఆరోపణలు

వరంగల్, మార్చి 27 (తీన్మార్ న్యూస్): రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై తెలంగాణ మంత్రి కొండా సురేఖ బుధవారం సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులను వదిలిపెట్టబోమని ఆమె అన్నారు. తన భర్త కొండా మురళీ ఫోన్‌ను కూడా ట్యాప్ చేశారని ఆమె ఆరోపించారు. బీఆర్ఎస్ పతనం ప్రారంభమైందని ఆమె వ్యాఖ్యానించారు. సీఎం కూతురుగా ఉన్నప్పుడు లిక్కర్ అక్రమ వ్యాపారం చేశారని కొండా సురేఖ ఆరోపించారు. అవినీతి సొమ్ముతో కేసీఆర్ కుటుంబం కోట్లకు పడగలెత్తిందని ధ్వజమెత్తారు. కాళేశ్వరం అవినీతిలో బీజేపీకి వాటా ఉందని, మేఘా కృష్ణారెడ్డి బీజేపీకి వెయ్యి కోట్ల రూపాయలను పార్టీ ఫండ్‌గా ఇచ్చారని ఆరోపించారు. అందుకే కాళేశ్వరం అవినీతిపై నోరు మెదపడం లేదని అన్నారు. ఇక మంత్రి కొండా సురేఖ భర్త కొండా మురళి మాట్లాడుతూ కొత్త–పాత కార్యకర్తలను కలుపుకుని పోతామని అన్నారు. వారంలో ఐదు రోజులు క్యాంపు కార్యాలయంలో అందుబాటులో ఉంటామని ప్రజలు, పార్టీ శ్రేణులకు ఆయన హామీ ఇచ్చారు.

# సీతక్క ఆగ్రహం

**మొదటి పేజీ తరువాయి**

సీతక్క ఉగ్ర నరసింహ అవతారమెత్తారు. తనపై తప్పుడు ప్రచారాలు చేస్తే నాశనం అయిపోతారంటూ శాపనార్థాలు పెట్టారు. ఇంతకీ సీతక్క ఇంతలా ఆగ్రహం వ్యక్తం చేయడానికికారణాలను పరిశీలిస్తే.. ఇటీవల మహబూబాబాద్‌లో ఏసీబీకి చిక్కిన మహిళా సబ్ రిజిస్ట్రార్‌తో తనకు సంబంధం అంటకట్టి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని గతంలో తన ప్రయివేట్ పిఏతనకు తెలియకుండా ఏదో పైరవీ చేస్తే వెంటనే అతన్ని తొలగించే తన నిజాయితీని నిరూపించుకుంటే, అది కూడా తనకే అంట కట్టి బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారనిఆగ్రహించారు. సొంత ఛానళ్ళు, యూట్యూబ్ లు పెట్టుకుని వ్యూస్ కోసం తన పై బురద జల్లతే నాశనం అవుతారని ఇష్టం వచ్చినట్లు తప్పుడు వార్తలను చేసినవాళ్ళు బాగుపడి, బట్టకట్టరనివారిపై దుమ్మెత్తి పోసింది. ఎవరు ఎలాంటి వ్యక్తులు అనే విషయాలు జనాలకు బాగా తెలుసు. మీరు రాసే తప్పుడు వార్తలను వారు నమ్మరు. కానీ డబ్బుల కోసం నా గురించి తప్పుడు వార్తలు రాసేవారు కచ్చితంగా నాశనం అవుతారు అని సీతక్క చెప్పుకొచ్చింది.

# విధులకు హాజరయ్యే సిబ్బంది బయోమెట్రిక్ లేకపోతే జీతం కట్

నారాయణపేట ప్రతినిధి, మార్చి 27 (తీన్మార్ న్యూస్): విధులకు హాజరయ్యే సిబ్బంది బయోమెట్రిక్ లేకపోతే జీతం కట్ చేయాల్సి వస్తుందని కలెక్టర్ కోయ శ్రీహర్ష వైద్యాధికారులను హెచ్చరించారు. బుధవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్లో వైద్య శాఖ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏ సిబ్బంది ఏ పని నిర్వహిస్తున్నారో ఫీల్డ్‌లో ఏమి చేశారు ఎన్ని ఇల్లు విజిట్ చేశారని అడిగి తెలుసుకున్నారు. లెప్రసి కేసులెన్ని వచ్చాయని మార్చిలో ఏ పని చేశారన్నారని ప్రశ్నించారు. ప్రైవేట్ ఆసుపత్రికి సంబంధించిన దరఖాస్తులను పర్యవేక్షించి క్లియర్ చేయాలన్నారు. విధులకు మూడు రోజులు ఆలస్యమైనచో జీతం కట్ చేస్తారని కలెక్టర్ తెలిపారు.

# సూర్యాపేటలో కదం తొక్కిన జర్నలిస్టులు



**మొదటి పేజీ తరువాయి**

మీడియాను నల్ల గొర్రెలతో పోల్చడంతో పాటు మీడియాపై తస్మాత్ జాగ్రత్త అంటూ బెదిరింపు ధోరణితో ప్రకటన వెలువరించడం ఎంత

వరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. సమాజానికి ఫోర్త్ ఎస్టేట్ గా ఉన్న జర్నలిస్టులను, వారి వృత్తిని ఎద్దేవా చేస్తూ మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. కొందరు డాక్టర్లు ధనార్జనే ధ్యేయంగా పెట్టుకొని పేద ప్రజల రక్తాన్ని జలగల్లాగా తాగుతున్నారని ఆరోపించారు. అలాంటి హాస్పిటల్ లపై పరిశోధనాత్మక వార్తలు రాస్తుంటే రాసే వారిపై నల్ల గొర్రెలతో పోల్చి భయభ్రాంతులకు గురి చేసే విధంగా ప్రవర్తించడం సిగ్గుచేటని, డాక్టర్లు విలేకరులకు తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రానున్న రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. అక్రమ సంపాదనే ధ్యేయంగా పనిచేస్తున్న కొందరు డాక్టర్లు కావాలనే జర్నలిస్టులను బెదిరించాలనే ధోరణితో, ఐఎంఏ పేరుతో ప్రకటనలు చేయడం దిక్కుమాలిన చర్యగా అభివర్ణించారు. నల్ల గొర్రెలుగా పోల్చిన ఈ జర్నలిస్టులే నల్ల సంపాదనను నల్ల రేసు కుక్కల వల్లే పసిగట్టి పరిశోధనాత్మక వార్తలు రాసి మీ అక్రమాల బండారాన్ని, బాగోతాన్ని ప్రజలకు తెలియజేస్తామని వివరించారు. కొందరు వైద్యులు ఆర్థికంగా బలోపేతం కావడం కోసం అక్రమ సంపాదన ధ్యేయంగా పెట్టుకొని పేద ప్రజల నుండి నానా రకాలుగా ఫీజులు, టెస్టుల రూపంలో దండుకుంటున్నారని అన్నారు. ఇలాంటి వార్తలను ప్రచురించిన వార్తాపత్రికలపై బెదిరింపు చర్యలకు పాల్పడుతున్న డాక్టర్లపై జిల్లా కలెక్టర్, వైద్య అధికారుల బృందం తనిఖీలు చేపట్టి ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్న హాస్పిటల్ లపై తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నిబంధనలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న పలు ప్రవేట్ హాస్పిటల్ పై కార్య చరణ త్వరలో ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐక్య క్యాలచరణ కమిటి నాయకులు చలసాని శ్రీనివాసరావు, వజ్జె వీరయ్య యాదవ్, ఐతగాని రాంబాబు గౌడ్,డాక్టర్ బంటు కృష్ణ,నాయిని శ్రీనివాసరావు, కందుకూరి యాదగిరి, చల్లా చంద్రశేఖర్, బుక్క రాంబాబు, గునగంటి సురేష్, యల్క సైదులు, ఊట్కూరి రవీందర్,రాపర్తి మహేష్, బందు శ్రీధర్, రూపా శ్రీనివాస్, సైదిరెడ్డి, ప్రవీణ్, శ్యామ్, రవి, మల్లికార్జున్, శిగ సురేష్ గౌడ్, ఫణి, నాగేందర్, యాకయ్య, సైదులు గౌడ్, మల్లేష్, రామకృష్ణ, అశోక్, సతీష్, ఉయ్యాల నరసయ్య, సుమన్, నరేష్, వెంకటేష్, చారి, రాంబాబు, శ్రావణ్, రమేష్, వెంకన్న, అజయ్, జహీర్, పాష, బాలు, ప్రభు జర్నలిస్టుల ఐక్య కార్యచరణ సమితి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పంటలు ఎండిపోవడానికి ప్రకృతి కారణం కాదు.. పాలకుల వైఫల్యమే కారణం

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి



సూర్యాపేట, మార్చి 27 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో రైతుల పంటలు ఎండుతున్న నేపథ్యంలో బీఆర్ఎస్ నాయకులు తీవ్ర ఆరోపణలు, వాఖ్యలు చేస్తున్నారు. రైతుల పట్ల, వారి సమస్యల పట్ల ప్రతిపక్ష హోదాలో అండగా నిలుస్తున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో రైతుల పంటలు ఎండిపోవడానికి ప్రకృతి వైపరీత్యం కారణం కాదు పాలకుల పాలనా వైఫల్యమే కారణమని అన్నారు బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి. సూర్యాపేట జిల్లాలో రావి చెరువును స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. నాలుగేళ్లుగా కాళేశ్వరం జలాలతో కళకళలాడిన రావి చెరువు ఎండిపోవడానికి కారణం పాలకుల నిర్లక్ష్యమేనని చెప్పారు. ప్రభుత్వ కక్షపూరిత వైఖరినే రైతుల దుస్థితికి కారణమన్నారు. పంటలు ఎండిపోతున్న జిల్లా మంత్రులకు సోయి, అవగాహన లేదన్నారు. నీళ్లున్నా, కేసీఆర్ , బీఆర్ఎస్ పై కక్షతో రైతులకు కాంగ్రెస్ శిక్ష వేసిందన్నారు. 20 టీఎంసీలు ఎత్తిపోసినా ఒక ఎకరం కూడా ఎండిపోయేది కాదని చెప్పారు.

రైతాంగానికి 2014 నాటి ముందు పరిస్థితులు పునరావృతం అవుతున్నాయని తెలిపారు జగదీష్ రెడ్డి. బీఆర్ఎస్ తరఫున ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి రూ.25 వేల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతుల నష్టానికి ఎండిపోయిన ప్రతి గింజకు బాధ్యులు పాలకులేనని చెప్పారు. మంత్రులు, ఎమ్మెల్యేల చేతకానితనంతోనే రైతులు బీఆర్ఎస్ నాయకుల్ని ఆశ్రయిస్తున్నారన్నారు. పది రోజులుగా జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు కనబడటం లేదని విమర్శించారు జగదీష్ రెడ్డి. రైతుల ఆగ్రహానికి ఎక్కడ గురవుతామోనని ముఖం చాటేస్తున్నారని విమర్శించారు. మంత్రులకు దమ్ముంటే మొనగాళ్లు అయితే, రైతుల దగ్గరికి రావాలని.. రైతాంగానికి ఊరటనిచ్చేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని చెప్పారు.

# నూతన హైకోర్టు నిర్మాణానికి సుప్రీంకోర్టు సీజే శంకుస్థాపన

హైదరాబాద్, మార్చి 27 (తీన్మార్ న్యూస్): ప్రజలకు న్యాయ సేవలు మరింత చేరువయ్యేలా మార్పులు రావాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ ఆకాంక్షించారు. రాజేంద్రనగర్‌లో తెలంగాణ నూతన హైకోర్టు భవన నిర్మాణానికి బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. బ్రిటీష్ కాలంలో కోర్టులు సార్వభౌమత్వాన్ని కలిగి ఉండేవని, మారిన కాలంతోపాటు కోర్టుల్లోనూ మార్పులు వస్తున్నాయన్నారు. యువత వేగంగా మార్పులు కోరుకుంటోందన్నారు. కింది కోర్టుల్లోనే కాదు హైకోర్టుల్లోనూ మౌలిక సౌకర్యాల కొరత ఉంది. కొత్త హైకోర్టు కోసం చొరవ తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం, హైకోర్టు సీజేను అభినందిస్తున్నా. నూతన భవనంలో స్త్రీలు, దివ్యాంగుల వంటి విభిన్న వర్గాలకు సౌకర్యాలుండాలి. న్యాయవ్యవస్థ విలువలు పెంపొందించేలా సీనియర్లు కృషి చేయాలి. సాంకేతిక యుగంలో కోర్టు కార్యకలాపాలకు ఇంటర్నెట్‌ను వాడుకోవాలి. ఇటీవల ఈ–కోర్టు పథకంలో భాగంగా పలు చోట్ల ఈ సేవా కేంద్రాలు ఏర్పాటయ్యాయి అని





పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పి.ఎస్.నర్సింహా, జస్టిస్ పి.వి. సంజయ్ కుమార్, హైకోర్టు సీజే జస్టిస్ అలోక్ అరాధే పలువురు న్యాయమూర్తులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

# రూ.38 కోట్లకు పైగా జప్తు చేసిన లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు

**మొదటి పేజీ తరువాయి**

చేసుకున్నట్లు రాష్ట్ర ఎన్నికల అధికారులు వెల్లడించారు. అదనంగా, 3.34 కోట్ల రూపాయల మద్యం మరియు 13.66 కోట్ల రూపాయల విలువైన గంజాయి వంటి డ్రగ్స్‌ను తెలంగాణ పోలీసులు మరియు ఇతర ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు జప్తు చేశాయి. 3.95 కోట్ల విలువైన ల్యాప్‌టాప్‌లు, వాహనాలు, కుక్కర్లు, చీరలు వంటి ఉచిత వస్తువులను కూడా పోలీసులు, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు స్వాధీనం చేసుకున్నాయి. సంగారెడ్డి జిల్లా ఐడీఏ బొల్లారంలోని పీఎస్ఎన్ మెడికేర్ ప్రైవేట్ లిమిటెడ్‌పై డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ (డీసీఏ), ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖల అధికారులు మార్చి 21, 22 తేదీల్లో ఆకస్మిక దాడులు చేశారు. నిషేధించబడిన డ్రగ్ 3-మిథైల్‌మెత్‌కాథినోన్ యొక్క అక్రమ తయారీ మరియు యూరోపియన్ దేశాలకు ఎగుమతి చేయడంలో కంపెనీ పాల్గొంది. ఈ పదార్థం నార్కోటిక్స్ మరియు సైకోట్రోపిక్ పదార్థాల చట్టం, 1985 ప్రకారం నిషేధించబడింది. ఈ ఆపరేషన్ రూ. 8.99 కోట్ల విలువైన 90.48 కిలోల 3-%వీవీజ%ని స్వాధీనం చేసుకుంది మరియు కంపెనీ డైరెక్టర్ కస్తూర్ రెడ్డి నెమళ్లపూడి, ప్రొడక్షన్ మేనేజర్ కె సుధాకర్ రెడ్డిని అరెస్టు చేసింది. , మరియు క్వాలిటీ కంట్రోల్ ఇన్‌ఛార్జ్ జి వెంకటేశ్వర్లు. ఇదే క్రమంలో రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం ఐడీఏ మంఖాల్‌లోని వనమాలి ఆర్గానిక్స్‌లో అధికారులు దాడులు నిర్వహించి రూ.1.13 కోట్ల విలువైన 11.5 కిలోల 3-ఎంఎంసిని స్వాధీనం చేసుకుని ప్లాంట్ మేనేజర్ కెవి రాజ గోపాల్‌ను పట్టుకున్నారు

# సీఎం రిలీఫ్ చెక్కులు కాజేత ఆరోపణలపై హరీశ్ కార్యాలయం ప్రకటన జారీ



హైదరాబాద్, మార్చి 27 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ సర్కార్ హయాంలో మాజీ మంత్రి హరీశ్ రావు చెంత పీఏగా పని చేసిన వ్యక్తి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు కాజేశారన్న ఆరోపణలపై హరీశ్ కార్యాలయం ప్రకటన జారీ చేసింది. ఈ ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేసింది. ఆ ప్రకటనలో ఏముందంటే హరీశ్ రావు పీఏ సీఎంఆర్ఎఫ్ చెక్కులు కాజేశాడనే ప్రచారాన్ని ఖండిస్తున్నాం. వాస్తవం ఏంటంటే నరేష్ అనే వ్యక్తి హరీశ్ రావు వద్ద పీఏ కాదు. అతను ఒక కంప్యూటర్ ఆపరేటర్‌గా, తాత్కాలిక ఉద్యోగిగా హరీశ్ కార్యాలయంలో పనిచేసేవారు. మంత్రిగా పదవీకాలం పూర్తయిన తర్వాత 06-12-2023 రోజున కార్యాలయ సిబ్బందిని పంపేశాం. ఆ రోజు నుంచి నరేష్‌తో కార్యాలయానికి ఎలాంటి సంబంధం లేదు. అయితే ఆఫీసు మూసివేసే క్రమంలో ఎలాంటి సమాచారం లేకుండా కొన్ని సీఎంఆర్ఎఫ్ చెక్కులను నరేష్ తన వెంట తీసుకువెళ్లినట్లు మా దృష్టికి వచ్చింది. దీనిపై వెంటనే మా కార్యాలయం స్పందించి, అతనిపై 17-12-2023న నార్సింగి పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశాం. కాబట్టి, ఆ వ్యక్తితో హరీశ్ రావుతో గానీ, కార్యాలయానికి గాని ఎలాంటి సంబంధం లేదు. ఈ వాస్తవాలు గుర్తించకుండా తప్పుడు ప్రచారం జరుగుతోంది. ఒక వ్యక్తి చేసిన తప్పును మొత్తం కార్యాలయానికి వర్తింపచేయడం బాధాకరం. ఎంతో మంది అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు సాయం చేశాం. వాస్తవాలు గుర్తించాలని కోరుతున్నాం అని ఆ ప్రకటనలో ఉంది.

తీన్మార్
తెలుగు దినపత్రిక

## ఇవిఎంలపై ఇంకా అనుమానాలే!

బిహెచ్ఇఎల్ తయారు చేసిన మన ఇవిఎం లకు పారిస్‌లో ఉన్న వరల్డ్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ సంస్థ ఎలాంటి ధ్రువీకరణ ఇవ్వలేదు. 2002 లో బిహెచ్ఇఎల్ పేటెంట్ కోసం దరఖాస్తు పంపి, తిరస్కరిస్తారనే భయంతో తన అభ్యర్థనను 2006లో వెనక్కి తీసుకుంది. 2010లో మాజీ న్యాయమంత్రి డా. సుబ్రమణ్య స్వామి ది హిందూలో 'బ్యాలెట్ రిగ్గింగ్ ఫలితాలపై కొంత ప్రభావం చూపితే ఇవిఎం చిప్ ద్వారా మొత్తం ఎన్నికలనే స్వాధీనం చేసుకోవచ్చు' అని రాశారు. ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి కూటమి 400 స్థానాలు సాధించాలని మోడీ, వై నాట్ 175 అని జగన్ అంటుంటే వారి ధీమాకి ఆశ్చర్యం కలుగుతుంది. ఫలితాల నిర్ణయాలు తమ చేతుల్లోనే ఉన్నట్లు వారు మాట్లాడుతున్నారు. 2019 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో 175 స్థానాల్లో జగన్ 151 కైవసం చేసుకుంటే అప్పటికి పాలక పక్షమైన టిడిపి కేవలం 23 చోట్ల గెలవడం అనూహ్యమే. గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో కెసిఆర్ పై వ్యక్తమైనంత జన వ్యతిరేకత అప్పుడు బాబుపై కనబడలేదని చెప్పాలి. అయినా భారీ ఓటమిని చవిచూశారు. మోడీ 400 స్థానాల్లో గెలుపు కోరుకోవడం కూడా అత్యాశే. దక్షిణ భారతంలో 130 సీట్లు పోగా ఉత్తరాన మిగిలేవి 395. అందులో కొద్ది చోట్లనైనా గెలిచే అవకాశాలున్న పార్టీలు ఎన్నో ఉన్నాయి. ఇలా చూస్తే గతం మాదిరే 300పై చిలుకుతో తృప్తి పడవలసిందే. అయితే ఈ ధీమాల వెనుక ఏమైనా గూడుపుఠాణి ఉందా! ఎన్నికల ప్రక్రియ, ఇవిఎంల నిర్వహణ ప్రభుత్వం కనుసన్నల్లో జరుగుతుంది కాబట్టి వాటిని తారుమారు చేసే అవకాశం వారికి లభిస్తుందా అనే అనుమానం కలుగుతుంది. దానికి బలం చేకూర్చే సందర్భాలు ఎన్నో ఉన్నాయి. మార్చి 18న భారత్ జోడో యాత్రలో భాగంగా ముంబైలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ 'ఇవిఎంలు లేకుండా మోడీ గెలవలేడు, రాజుగారి ప్రాణం ఇవిఎంల్లోనే ఉంది' అని అన్నాడు. విశేషమేమిటంటే మన ఇవిఎంలు సంపూర్ణంగా సురక్షితమైన ఎన్నిక సాధనాలు అని ఏ ప్రపంచ స్థాయి సంస్థ కూడా నిర్ధారించలేదు. బిహెచ్ఇఎల్ తయారు చేసిన మన ఇవిఎంలకు పారిస్‌లో ఉన్న వరల్డ్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ సంస్థ ఎలాంటి ధ్రువీకరణ ఇవ్వలేదు. 2002 లో బిహెచ్ఇఎల్ పేటెంట్ కోసం దరఖాస్తు పంపి, తిరస్కరిస్తారనే భయంతో తన అభ్యర్థనను 2006లో వెనక్కి తీసుకుంది. 2010లో మాజీ న్యాయమంత్రి డా. సుబ్రమణ్య స్వామి ది హిందూలో 'బ్యాలెట్ రిగ్గింగ్ ఫలితాలపై కొంత ప్రభావం చూపితే ఇవిఎం చిప్ ద్వారా మొత్తం ఎన్నికలనే స్వాధీనం చేసుకోవచ్చు' అని రాశారు. ఈ రోజుల్లో ప్రపంచంలో హ్యాకింగ్ చేయలేని ఎలక్ట్రానిక్ పరికరమేదీ లేదనేది అందరూ ఒప్పుకొనే సత్యం. గోవాలో ఈ నెలలోనే గోవాన్స్ అజినెస్ట్ ఇవిఎమ్స్ అని ఆందోళన చేపట్టారు. పంజాబ్ లోను అంబేద్కర్ నవయువక్ దళ్ తమ వ్యతిరేకతను వ్యక్తం చేస్తోంది. చాలా కాలంగా మేము ఈ సమస్యను లేవనెత్తుతూనే ఉన్నాము, 2024 సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నందున మళ్లీ ప్రజల దృష్టికి తీసుకు రావడానికి మేము ఈ ప్రచారాన్ని ప్రారంభించాం అని ఆ సంస్థ అధ్యక్షుడు బన్సీ లాల్ ప్రేమి అన్నారు. ఇవిఎంలను హ్యాక్ చేయవచ్చని ఎవరైనా నిరూపించాలని ఎన్నికల సంఘం కోరినప్పుడు సుప్రీంకోర్టు న్యాయవాదుల నేతృత్వంలోని ఇవిఎం హటావో దేశ్ బచావో మోర్చా సవాలును స్వీకరించిందని ప్రేమి చెప్పారు. తమకు యాభై యంత్రాలను అందించాలని, ఆ యంత్రాలను ఎలా తారుమారు చేస్తారో నిరూపిస్తామని అ సంస్థ అంది. అయితే ఇది ఇవిఎంల చట్టపర రక్షణ వ్యవస్థకు భంగకరంగా ఉందని ఎన్నికల సంఘం నిరాకరించింది. గత సార్వత్రిక ఎన్నికల సమయంలో కూడా వివిధ పార్టీలు పేపర్ బ్యాలెట్‌లకు తిరిగి తేవాలని లేదా ఓటర్– వెరిఫైడ్ పేపర్ ఆడిట్ ట్రయల్ (వివిపిఎటి)ను మెరుగుపరచాలని డిమాండ్ చేశాయి. ఓటు వేసిన అభ్యర్థి గుర్తుతో కూడిన ప్రింటెడ్ పేపర్ స్లిప్ సీలు చేసిన పెట్టెలో వేయడానికి ముందు ఓటరుకు ఏడు సెకన్ల పాటు కనిపిస్తుంది. దాని కాపీని ఓటరుకు ఇవ్వాలని, అంతే కాకుండా ఆ స్లిప్‌పై ఓటు వేసిన తేదీ, సమయం కూడా ఉండాలని కాంగ్రెస్ నాయకులు సుప్రీం కోర్టులో పిటిషన్ కూడా వేశారు. అభ్యర్థులు కోరిన చోట వివి పాట్ చిట్టీలను లెక్కించాలని అసోసియేషన్ ఫర్ డెమోక్రాటిక్ రిఫార్మ్ దాఖలు చేసిన పిటిషన్‌కు ప్రతిస్పందనగా ప్రతి ఎన్నికలలో అన్ని స్లిప్పులను లెక్కించినట్లయితే, అది పరోక్ష మార్గాల ద్వారా పేపర్ బ్యాలెట్‌లను తిరిగి ప్రవేశపెట్టినట్లే అవుతుందని సుప్రీం కోర్టు పేర్కొంది.
సాంకేతిక నిపుణుల్లో కూడా ఇవిఎంల విషయంలో ఏకాభిప్రాయం లేదు. వీటి వల్ల పెద్ద ఎత్తున రిగ్గింగ్ జరగడానికి అవకాశం లేదని కొందరు నిపుణులు వాదిస్తున్నప్పటికీ, ఎంపిక చేసిన చోట్ల తారుమారు జరగవచ్చని కొందరు సూచిస్తున్నారు. అప్పుడప్పుడు కొన్ని ఓట్లు వేరే పార్టీకి వెళ్లడం చూశాం. కానీ 20 లక్షల యంత్రాలలో ఇది నాలుగైదింట్లో జరుగుతుంది. అందువల్ల మొత్తం వ్యవస్థను వ్యతిరేకించడం తప్పు. అయితే ఆ రకమైన అవకతవకలను ఎలా ఆపాలి, నిరోధించాలి అనేది ముఖ్యం అని మాజీ ప్రధాన ఎన్నికల సాధికారి ఖురేషి అన్నారు. ఎన్నికలను తారుమారు చేయడం బ్యాలెట్ బాక్సులను నింపే పాత రోజులు కావివి. ఇప్పుడు మీరు శాసనసభలో మెజారిటీని ప్రభావితం చేసే రీతిలో ఎంపికను తారుమారు చేయవచ్చు అని జగదీప్ చోకర్ అనే రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. ఓట్ల లెక్కింపులో ఇవిఎంలను కంప్యూటర్‌కు కలిపి ఎవరికెన్ని ఓట్లు వచ్చాయో తేలుస్తారు. వాటి ఆధారంగా ఫలితాలను ప్రకటిస్తారు. కంప్యూటర్ లోపల ఏముందో, ఇవిఎంలో ఏముందో తెలియదు. అందుకే వివిపాట్ స్లిప్ లను 100 % లెక్కించాలని, తుది ఫలితాల ప్రకటనకు స్లిప్‌ల లెక్కే పరిగణనలోకి తీసుకోవాలని ఆగస్టు 2023లో 79 మంది రిటైర్డ్ ఐఎఎస్ అధికారులు ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. స్లిప్‌లపై అభ్యర్థి సంఖ్య, పార్టీ మొదలైన వాటి పేరును ముద్రించడంతో పాటు, ఆ కాగితంపై బార్‌కోడ్‌ను కూడా ముద్రించాలి. బార్‌కోడ్ ఆధారంగా లెక్కింపు జరగాలని వారు కోరారు. ముంబైకి చెందిన న్యాయవాది సునీల్ అహ్యా, సోర్స్ కోడ్ ఆడిట్ కోసం ఐఇఇఇ1028 అంతర్జాతీయ ప్రమాణమని, అయితే దీనిని భారత ఎన్నికల సంఘం ఉపయోగిస్తుందా లేదా అనేది తెలియదని కోర్టులో పిల్ వేశారు. ఆ విచారణ సందర్భంగా ఎన్నిక సంఘం సాంకేతిక మూల్యాంకన కమిటీ కోడ్‌ను ఆడిట్ చేస్తుందని, దాని వద్ద సమాచారం అందుబాటులో ఉందని ఎన్నిక సంఘం కోర్టుకు తెలిపింది.

# ఎన్నికల అధికారులకి శిక్షణ తరగతులు

**- పాల్గొననున్న ప్రెసైడింగ్, అసిస్టెంట్ ప్రెసైడింగ్ అధికారులు**
**- ఎవరికి మినహాయింపు లేదు**
**- జిల్లా కలెక్టర్ హనుమంతు కే. జేండగే ఆదేశాలు జారీ**

భువనగిరి జిల్లా ప్రతినిధి, మార్చి 27(తీన్మార్ న్యూస్): వచ్చే ఏప్రిల్ ఒకటి, రెండవ తేదీలలో రెండు రోజుల పాటు ప్రిసైడింగ్ అధికారులకు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కె. జెండగే తెలిపారు బుధవారం నాడు కాన్ఫరెన్స్ హాలులో ఆయన పీఓ, ఏపిఓ ల శిక్షణ కార్యక్రమాల ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 1, 2 తేదీలలో రెండు రోజుల పాటు భువనగిరి పట్టణంలోని వెన్నెల కాలేజీలో ఉదయం 9–00 నుండి 1.30 వరకు, మధ్యాహ్నం 1–30 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రిసైడింగ్ అధికారులకు, అసిస్టెంట్ పిసైడింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో విధులు కేటాయించిన ప్రతి ఒక్కరూ అందుబాటులో వుండి ఎన్నికల విధులకు హాజరు కావాలని, ఎలాంటి మినహాయింపు లేదని, ఎవరైనా విధులకు గైరు హాజరు అయితే రిప్రజెంటేటివ్ ఆఫ్ పీపుల్ యాక్ట్ 1951 ప్రకారం తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో పిఓ, ఎపిఓ అధికారుల పాత్ర కీలకమని, పోలింగ్ రోజు నిర్వహించే విధుల పట్ల, ఇవిఎం యంత్రాల పట్ల పూర్తి అవగాహన కలిగించాలని, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వి.వి. ప్యాట్లను పోలింగ్ కేంద్రాలలో అమర్చడం, మాక్ పోలింగ్ నిర్వహణ, ప్రిసైడింగ్ అధికారుల హ్యాండ్ బుక్ లోని ప్రతి అంశాన్ని వారికి వివరించాలని, ప్రిసైడింగ్ ఆఫీసర్ హ్యాండ్ బుక్ లో సూచించిన విధంగా మొత్తం పోలింగ్ సామాగ్రిని పొందడం, ఫారములు, కవర్స్, మెటీరియల్స్, మాక్ పోల్ సర్టిఫికెట్ ఇచ్చే విధానంపై, ఇవిఎం యంత్రాలలో క్లోజ్, రిజల్టు, క్లియర్ వ్యవస్థలపై, వీవీప్యాటులో 7 సెకన్లలో వచ్చే స్లిప్స్ పై, పోల్ జరిగే సందర్భంలో కంట్రోల్ యూనిట్, వీవీప్యాట్, బ్యాలెట్ యూనిట్లలో ట్రబుల్ షూట్స్ పై అవగాహన కలిగించాలని, పోలింగుకు 90 నిమిషాల ముందు మాక్ పోల్ నిర్వహణ, మాక్ పోల్ సమయంలో కనీసం 50 ఓట్లు వేయడం, నిర్ణీత సమయానికి పోలింగ్ ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవడం, ఓటింగు గోప్యత నిబంధనలపై అవగాహన, బ్యాలెట్ గోప్యతను కాపాడే విధంగా ఓటింగ్ కంపార్ట్మెంట్లను ఏర్పాటు చేసుకోవడం, పోలింగ్ స్టేషన్ ప్రాంతం, ఓటర్ల వివరాలు తెలిపే నోటీసు బోర్డులు, ఫారం –7 లో పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాని పోలింగ్ స్టేషన్ బయట ప్రదర్శించడం, పోలింగ్ సందర్భంలో వచ్చే టెండర్ ఓటు, ఛాలెంజ్ ఓట్లపై అవగాహన, పోలింగ్ పూర్తయిన తర్వాత కంట్రోల్ యూనిట్ లో క్లోజ్ బటన్ పోలింగ్ ఏజెంట్ల ముందు చేసి డిక్లరేషన్ ఇవ్వడం, ప్రిసైడింగ్ ఆఫీసర్ హ్యాండ్ బుక్ లోని సూచనల ప్రకారం అన్ని పత్రాలను సీల్ చేయడంపై రీసెర్చ్ పర్సన్స్ (అసెంబ్లీ స్థాయి ట్రైనర్స్) తగిన శిక్షణ అందించాలని తెలిపారు. శిక్షణ తరగతులకు హాజరయ్యే పిఓ, ఏపివోల నుండి పోస్టల్ బ్యాలెట్ 12, 12– A ఫామ్స్ ద్వారా వివరాలు పొందాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్, రెవెన్యూ డివిజనల్ అధికారులు అమరేందర్, శేఖర్ రెడ్డి, నోడల్ అధికారులు కే.నారాయణ రెడ్డి, జయపాల్ రెడ్డి, విద్యాసాగర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్మోహన ప్రసాద్, తహసీల్దారులు, జిల్లా స్థాయి ట్రైనర్స్ నర్సిరెడ్డి, హరినాథ రెడ్డి, అసెంబ్లీ స్థాయి ట్రైనర్స్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.






# ఆస్తి కోసం అత్తను చంపిన అల్లుడు...

**- పతకం ప్రకారమే హత్య చేసినట్లు అంగీకారం**
**- అనుమానస్పద మృతిగా సృష్టించిన వైనం**
**- కేసును ఛేదించిన పోలీసులు**
**- నిందితున్ని రిమాండ్ కి తరలింపు**



టేక్మాల్, మార్చి 27(తీన్మార్ న్యూస్): ఆస్తి కోసం అత్తను, అల్లుడు దారుణంగా చంపి, అనుమానస్పద మృతిగా సృష్టించిన కేసును ఎట్టకేలకు పోలీసులు ఛేధించారు. నిందితుడిని రిమాండ్ కు తరలించారు. నిందితుడు వట్‌పల్లి మండలం, మర్వెల్లి గ్రామానికి చెందిన మల్లగుల్ల యేసు తండ్రి మొగులయ్య, మరవెల్లీ గ్రామం ఇప్పటి వరకు సేకరించిన ఆధారాలు, ఈ రికార్డులో లభ్యమైన మెటీరియల్ వస్తువుల ప్రకారం, 2023 ఆగస్టు నెలలో, ఫిర్యాదుదారు తండ్రి అనారోగ్యం కారణంగా మరణించారు. అప్పటి నుండి మృతురాలు ఒంటరిగా తంప్లూర్ గ్రామంలో నివసిస్తున్నారు. నిందితుడు అప్పుడప్పుడు ఆమె ఇంటికి వచ్చేవాడు. మార్చి 20 న ఉదయం 09.30 గంటలకు మృతురాలు నిందితునికి ఫోన్ చేసి ఈరోజు న్యాయవాదిని కలుస్తామనీ చెప్పినట్లు, అనంతరం మధ్యాహ్నం 2:30 గంటల ప్రాంతంలో స్ప్లెండర్ ప్లస్ బైక్‌పై ఇద్దరూ జోగిపేటకు వెళ్లినట్లు, అక్కడ లాయర్ లేకపోవడంతో అక్కడి నుంచి ఇద్దరూ బైక్‌పై తంపులూరు గ్రామంలోని మృతురాలి ఇంటికి వెళ్లారు. అక్కడ రాత్రి వేళల్లో నిందితుడు ఆమెను హత్య చేస్తే, ఆ భూమి తన అత్త మాత్రమే దక్కుతుందని పథకం వేసినట్లు, అప్పుడు అతని భార్య తన అత్తకి యొక్క ఏకైక కుమార్తె, కాబట్టి అతనికి కూడా భూమి లభించే అవకాశం ఉంది. అతను ఆమెను చంపడానికి సరైన సమయం కోసం ఎదురుచూస్తుండగా, మార్చి 21 న తెల్లవారుజామున 03:30 గంటలకు, అతను మృతురాలి ఇంట్లో సుత్తిని తీసుకొని, ఆమె తలపై రెండుసార్లు కొట్టినట్లు, దీని కారణంగా మృతురాలి తలపై రక్త గాయాలు అయి అక్కడిక క్కడే మృతి చెందారు. ఆ తర్వాత కొడవలితో అల్మారా తలుపు తెరిచి పెట్టెలో ఉంచిన బంగారు ఆభరణాలు తీసుకుని జేబులో పెట్టుకొని అక్కడినుండి పరారు అయినట్లు పోలీసులు తెలిపారు.




# దేవరకొండ పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో నిండు ప్రాణాలు గాల్లో కలుసుడే...

దేవరకొండ, మార్చి 27(తీన్మార్ న్యూస్): దేవరకొండ పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో నేలకు ఒక ప్రాణాలు గాల్లో గలుస్తున్నాయి అందులో దేవరకొండ నియోజకవర్గం గిరిజన లంబాడి ప్రాంతం గర్భిణీ స్త్రీలను సీరియస్ అయ్యేంత వరకు పట్టించుకోకపోవడం సీరియస్ అయిన తర్వాత ప్రైవేట్ హాస్పిటల్లో చూపించుకోకపోతే నల్గొండ హైదరాబాద్ కు పంపియడం మార్గమధ్యలో నిండు ప్రాణాలు పోవడం జరుగుతుంది మొన్న ఆదివారం రోజున ఆరోగ్యంతో ఉన్న సాలి గర్భవతి పండంటి బిడ్డను జన్మనిచ్చి సంతోషంగా ఉండాల్సిన సమయంలో కడుపునొప్పి ఉందని ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే తనకు డాక్టర్లు పట్టించుకోకపోవడం నిర్లక్ష్యం వహించడం ఆ గర్భిణికి మహిళకి ఫిట్స్ రావడంతో హైదరాబాద్ పంపించారు. మార్గమధ్యలో మల్లేపల్లి దాటగానే ప్రాణము వదిలేసింది ప్రభుత్వ ఆసుపత్రిలో పురుగుల మందు తాగి ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే ప్రాణంతో బయట పడతామని నమ్మకం లేకుండా పోయింది అధికారులు పర్యటించే సమయంలో పూలతో డెకరేషన్తో ఆరాటాలతో హంగామా చేస్తారు తప్ప ప్రభుత్వ ఆసుపత్రిలో ఇప్పటివరకు ఎమర్జెన్సీతో సరిపడా సదుపాయాలు లేకపోవడంతో గిరిజన లంబాడి పేద బిడ్డలు ప్రైవేట్ హాస్పిటల్ లో చూపిచ్చుకోలేక గిరిజన ప్రజలు లబోదిబో అంటూ ప్రాణాలు కోల్పోతున్నారు తప్ప ప్రాణాలు కాపాడడం లేదు ప్రభుత్వ ఆసుపత్రిలో జ్వరం సర్ది చిన్న చిన్న వాటికే పరిమితం ఏదైనా టైఫాయిడ్ మలేరియా డెంగు లాంటివి వస్తే మాత్రం ప్రైవేట్ తప్పడం లేదు ప్రభుత్వ ఆసుపత్రిలో అధికారులు నామమాత్రంగానే పనిచేస్తున్నారు. కనుక పై అధికారులు చొరవ తీసుకొని వస్తున్న నిధులు ఏంటి ఉండాల్సిన సదుపాయాలు ఉండే విధంగా వచ్చే రోగులకు ప్రభుత్వ ఆసుపత్రిలోనే నయమయ్యే విధంగా అధికారులు పట్టించుకోవాలని జనసేన పార్టీ సీనియర్ నాయకులు చందు నాయక్ అన్నారు.



# ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

పాలకవీడు, మార్చి 27(తీన్మార్ న్యూస్): పాలకవీడు మండలంలోని రవి పహాడ్ గ్రామ శివారులోని ఫారెస్ట్ లో చెట్టుకు ఉరివేసుకుని జార?ండ్ రాష్ట్రానికి చెందిన వ్యక్తి మృతి చెందాడు. పాలకవీడు ఎస్సై లక్ష్మీ నరసయ్య తెలిపిన వివరాల ప్రకారం జార?ండ్ రాష్ట్రంలోని లో తెహార్ జిల్లా తోట గ్రామానికి చెందిన సితాన్ భూయాన్ (23) అనే యువకుడు జిడిసిఎల్ ఏజెన్సీలో గత కొంతకాలంగా పనిచేస్తున్నారు. ఇటీవల ఆ ఏజెన్సీ వారు డెక్కన్ పరిశ్రమలో కాంట్రాక్టు తీసుకొని కార్మికులను పంపిస్తున్నారు. అందులో భాగంగా సితాన్ భూయాన్ తన సోదరుడు రాజ్ దీప్ కుమార్ బామ్మర్ది నమ్మి బుయాన్ తో కలిసి వచ్చి డెక్కన్ సిమెంట్ పరిశ్రమలో కార్మికులుగా పనిచేస్తున్నారు. సితాన్ భూయాన్ ఇటీవల పెళ్లి కుదిరింది. పెళ్లి తనకు ఇష్టం లేదని మంగళవారం తన సోదరుడు బామ్మర్దికి వివరించాడని పెళ్లి ఇష్టం లేకనే కుటుంబ సభ్యులకు చెప్పలేక మంగళవారం సాయంత్రం బయటికి వెళ్లాడని అతని కోసం అతని సోదరుడు బామ్మర్ది వెతికిన కనిపించలేదు బుధవారం తెల్లవారుజామున చెట్టుకు వైరు తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు బామ్మర్ది సోదరుడు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హుజూర్నగర్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని అన్నారు.



# పెరిక కార్పొరేషన్ ప్రకటించడం పట్ల బీర్ల ఐలయ్యకు పెరిక కులస్తుల సన్మానం



రాజపేట, మార్చి 27(తీన్మార్ న్యూస్): రాజాపేట మండలంలోని పెరిక పురగిరి క్షత్రియ కులస్తులు బుధవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను కలిసి ప్రత్యేకంగా మెమెంటో అందజేసి, శాలువాతో సత్కరించారు. ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు పట్ల వారి సంతోషం వ్యక్తం చేసి అభినందించారు. అభయాంజనేయ స్వామి ఆలయ సమీపంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 5 లక్షల రూపాయలు మంజూరు చేయాలని కోరగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సానుకూలంగా స్పందించినట్లు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు చెప్పారు. రాజపేట మండల క్షత్రియ అధ్యక్షులు సోమసాని రాజమల్లయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మేడిశెట్టి సత్యనారాయణ, మంచాల భద్రయ్య, బెడిద కృష్ణ, బిల్ల శ్రీనివాసులు, దాచేపల్లి శ్రీనివాసులు, బెడిద వీరేశం, సోమసాని సురేందర్, సంధుల వెంకటేశం, మేటిశెట్టి సురేందర్, దిడ్డి నర్సింలు, చింతం వేణు, అంకతి సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.


# ఓటర్ జాబితాను రూపొందించాలి



**- ఎక్సైజ్ సీఐ దీపిక**

ఆలేరు, మార్చి 27(తీన్మార్ న్యూస్): మండలంలోని కొలనుపాక కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గ ఎన్నికల నేపథ్యంలో ఎక్సైజ్ సీఐ దీపిక బుధవారం సొసైటీని సందర్శించి పలు సూచనలు చేశారు. మొదటగా సభ్యులందరినీ నిర్ధారించుకొని ఓటర్ జాబితాను రూపొందించాలని తెలిపారు. సొసైటీ ప్రతి సభ్యునికి గుర్తింపు కార్డు విధిగా ఉండాలని ఆమె తెలిపారు. ఆమె వెంట ఎక్సైజ్ ఎస్సై విజయ్, కానిస్టేబుల్ విజయలక్ష్మి, గౌడ సంఘం మాజీ అధ్యక్షులు, సభ్యులు తదితరులు ఉన్నారు.

# పాము కాటుతో వ్యక్తి మృతి



ఆత్మకూర్, మార్చి 27 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, ఆత్మకూరు మండల పరిధిలోని ఆరేపల్లి గ్రామానికి చెందిన ఏటి చిన్న నాగన్న ( 63) తండ్రి శాంతన్న గ్రామం ఆరేపల్లి గ్రామానికి చెందిన ఇతను మంగళవారం రాత్రి తన సొంత పోలంలకు వెల్లిన సందర్భంలో పాము కర్చినట్లు అనుమానం వచ్చిన, ఏమి కాదులే ధైర్యంతో ఇంటికి వచ్చి ఉన్నాడు. తిరిగి రాత్రి కడుపులో బిగ్గరపట్టడం గుండె బిగ్గర పట్టడంతో ఇంటివారికి చెప్పడంతో ఇంటి వారు ప్రథమ చికిత్స, ఆరెపల్లి తీసుకువెళ్లినట్లు అయితే విషం ఎక్కువగా పాకడంతో తరలించినట్లు మార్గమధ్యమంలో మరణించినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. మరిన్ని వివరాలు పోలీసు శాఖ వారు అందిస్తారు.

# నేటి నుంచి బండలయ్య స్వామి ఉర్సు షరీఫ్ మహోత్సవాలు





మదనాపూర్, మార్చి 27(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, మదనాపురం మండలం, గోపన్ పేట గ్రామంలో బుధవారం రోజు బండలయ్య అమీర్ ఆధ్వర్యంలో ఘనంగా ఉర్సు షరీఫ్ ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఈ ఉర్సు మహోత్సవానికి కర్ణాటక ఉమ్మడి రాష్ట్రాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కులు తీర్చుకుంటారని బాబుమియా జేష్ట పుత్రుడు ఆలయ కమిటీ అధ్యక్షులు ఎండి బషీర్ తెలిపారు. గురువారం రోజు గంధం, శుక్రవారం ఉర్సు షరీఫ్ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ ఉత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి, మక్తల్ నియోజకవర్గం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి, హాజరుకానునట్లు తెలిపారు. మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు తెలిపారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన మస్జిద్ కమిటీ

## గౌరవ అధ్యక్షులు లాయక్ అలీ



భువనగిరి టౌన్, మార్చి 27(తీన్మార్ న్యూస్): పట్టణంలోని స్థానిక రైల్వే స్టేషన్ లో పరిధిలో గల మస్జిద్ ఏ ఖుబా(పాతిమ)కమిటీ ఆధ్వర్యంలో చల్లటి చలివేంద్రాన్ని బుధవారం రోజు మజీద్ కమిటీ గౌరవ అధ్యక్షులు, నాయబ్ తాహసీల్దార్ మొహమ్మద్ లాయక్ అలీ కలసి ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చలి వేంద్రాన్ని ప్రారంభించామని చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ప్రయాణికులకు వాహనదారులకు, బాటసారులకు మంచినీరుని తాగిపించేందుకు ఒక సంకల్పంతో ఏర్పాటు చేశామని అన్నారు. వేసవి కాలం ముగసేవరకు చలివేద్రం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ ఖలీల్, ఉపాధ్యక్షులు ఖలీల్ ఖాన్, మసీద్ పెద్దలు యూనుస్, అబ్దుల్ రహీమ్, షానూర్, ఆజాం, ఇమామ్ అతల్లాహ్, ఆరిఫ్, అన్వర్, చోటు, ఉబేర్, అఖిల్ చౌదరి, తోఫిక్, కరీం, హదిస్,సోను, సోహెల్, రబ్బానీ, మజీద్, బషీర్, అన్వర్, ఇబ్రహీం, ఆటో బస్తి వాసులు, మైనారిటీ సహోదరులు తదితరులు పాల్గొన్నారు. ఈ చలివేంద్ర కార్యక్రమానికి సహకరించిన మజీద్ కమిటీ సభ్యులకు మరియు మైనార్టీ సోదరులకు ధన్యవాదాలు తెలిపారు.

# నిరుపేదల పాలిట ఆపద్బాంధవుడు ఎమ్మెల్యే తుడి మేఘ రెడ్డి



వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, మార్చి 27(తీన్మార్ న్యూస్): పేద ప్రజల కష్టాలను తీరుస్తున్న మహనీయుడు ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి కేవలం వనపర్తి నియోజకవర్గంలో ప్రజల కొరకు ప్రజల కష్టాలను తెలిసిన వ్యక్తి ప్రజల కష్టమే తన కష్టముగా అనుకునే నాయకుడు ఎవరైనా ఉన్నారు అంటే ఆ నాయకుడే మన వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేగా రెడ్డి అని చెప్పుకుంటున్నారు. పెద్దమందడి మండలంలోని, పెద్దమందడి గ్రామంలో నిరుపేద అయినటువంటి గాలి బాలయ్య గాలి బాలమ్మ కు నలుగురు కూతుర్లు ఆ నిరుపేద కుటుంబంలో గత సంవత్సరం మొదటి అమ్మాయి వివాహము చేయగా, ఈ సంవత్సరం రెండవ అమ్మాయి జ్యోతి వివాహం కొరకై ఆర్థిక సహాయాన్ని 15వేల రూపాయలను మన వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆర్థిక సహాయం పెద్దమందడి టిఎంఆర్ నాయకుల ద్వారా అందజేశారు. ఆర్థిక సహాయాన్ని అందుకున్న ఆ నిరుపేద గాలి బాలయ్య కుటుంబం మన ఎమ్మెల్యే మేగా రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# నెర్రె వారిన నేలను చూసి కన్నీళ్లతో కడుపు నింపుదమన్న రైతులు కన్నీళ్లు

- కాలువలే ఎండిపోయే
- వర్షం కోసం ఎదురు చూస్తే....
- కన్నీటి వర్షం కురుస్తోంది..!



ఎండకాలమొచ్చి ఎక్కిరియ్యనేవట్టే ఎటు చూసినా పంట ఎండిపోవట్టే. కరువమ్మ నీ యింట కన్నీరు జల పంట సంద్రమై పండేన రైతన్న కళ్ల నిండా, కరువమ్మను చూసి వరి కొమ్మలు ఉరి వేసుకున్నట్టు ఎండిపోయిన పొలం చూసి రైతన్న గుండెలు ఉరేసుకుంటున్నయి. పొట్టకొచ్చిన పంట పొట్టలెండుతుంటే సూడలేక ఆలి పుస్తెలమ్మి బోరుమంటు బోర్లు వేస్తే, సుడి వద్ద పాణాలకు సుక్క నీళ్లు రాక అప్పు సేసిన తిప్పలు సుడి గుండమై సుట్టు ముట్టే. పాతాళ గంగమ్మ పైకన్న రాదాయే పై నున్న వానమ్మ ఇగనన్న రాదాయే.. వరి కొమ్మల ఎత నుు తీర్చా అర్చకుడినై అర్చించిన అంబుపుడు కూడా అందిరాడాయే.. నెర్రె వారిన నేలను చూసి కన్నీళ్లతో కడుపు నింపుదమన్న కళ్ల నీళ్ళ కాలువలే ఎండిపోయే, అడుగంటిన బోరు బావుల తీరు ఏరు లేక బోరుమన్న వరి గుండెల నేత్రాల చూసి కరువమ్మ పంట సేళ్ళ మీద నృత్యం చేస్తుంటే.. ఎండిపోయిన గుండెలు నింప ఏ నెత్తురు అప్పు దేవాలే, నర నరాల తీరు ఏరులై పారినట్టు పాలధారల వలే



పాలియ్యలేనాయే... నాగలి కర్రుతో భూతల్లికి గాయం చేసి పొలం చదును చేసిన, కన్నకొడుకని కట్టం రాకుండా కాపాడుకున్న భూతల్లి ఏనాడు ఏమనలేదు..! ఈ నాడు భూతల్లి కరువుల బరువు వోయలేక బీటలు వారిపోతున్నాయి. తడారుతున్న పేదాలలో చిరునవ్వును తిన్న కరువు రక్కసి కోరల్లో చిక్కి ఆహారమయ్యాయి, కరువు దాహం తీర్చ కన్నీరు సరిపోక కనుముసు కుంటుంది, నీరు లేక ఎండిపోయి దాహం దాహం అంటున్న పంట సేండ్ల హాహాకారాలు, బండ బారిన మొండి గుండెకి సేరేదెల వాన దేవుడు వచ్చేదెల. వర్షం కురిసేదెల..!

పగ బాట్టిన కాలం కరువును పంపి కర్షకుణిపై కన్నెర్ర చేసిన మెతుకు మెతుకుకై రైతు బతుకు కుతకుత ఉడుకుతున్నా మీ కంచంలో మెతుకునైనా.... మీ రైతు బిడ్డ...! జై జవాన్ జై కిసాన్.

# కర్నె శిరీష ( బర్రెలక్క )వివాహ ప్రధనం

- హాజరైన కాంటెస్టడ్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయనంద్



వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, మార్చి 27(తీన్మార్ న్యూస్): కర్నె శిరీష (బర్రెలక్క) ఆహ్వానం మేరకు వనపర్తి నియోజకవర్గం కంటెస్టెంట్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ వివాహ ప్రధనం కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నె శిరీష (బర్రెలక్క) శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా బరిలో నిలిచి ఎన్నికల్లో తెలుగు రాష్ట్రాల్లో మహిళలకు, యువతకు ఆదర్శంగా నిలిచారు. ఒక గ్రామీణ ప్రాంతం నుంచి తల్లి ప్రజల ఆదరణతో చాలా తక్కువ సమయంలో సోదరి శిరీష మంచి పేరు తెచ్చుకున్నదని వివాహ జీవితం లో సుఖ సంతోషాలతో పాటు ఆయురారోగ్యాలు ఉండాలని ఆశీర్వదించారు.

# ప్రజలకు ఉచిత విద్య ఉచిత వైద్యం అందించండి

- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సిపిఐ సూచన



పాలకవీడు, మార్చి 27(తీన్మార్ న్యూస్): దేశంలోని ప్రజలందరికీ ఉచిత విద్య ఉచిత వైద్యం అందించే దిశగా పాలకులు ఆలోచన చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనంజయ నాయుడు ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. బుధవారం నాడు ఆయన పాలకవీడు మండల సిపిఐ కార్యదర్శి ముళ్ళ జానయ్య తో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఓట్ల కోసం వివిధ జనాకర్షణ పథకాలను ప్రకటిస్తున్న బూర్జువా పార్టీలు ప్రజలకు ఉచితంగా విద్య వైద్యం అందించే దిశగా ఆలోచన చేయాలని ఉచిత విద్యను కార్పొరేటు పాఠశాలల కళాశాల స్థాయిలో పేద మధ్యతరగతి వర్గాల పిల్లలకు అందిస్తే వారు ఉన్నత విద్య అభ్యసించి మంచి ఉద్యోగాలు సంపాదించి వారు తమకు తమ కుటుంబాలకు అవసరమైనవి సమకూర్చుకుంటారని, అంతేగాని ప్రభుత్వాలు ఇచ్చే బిచ్చాలకోసం ఎదురు చూడరని, ఉచిత గొర్రెల పంపిణీ ఉచిత చేప పిల్లల పంపిణీ కిలో రూపాయి బియ్యం లాంటి జనాకర్షణ పథకాలు ఎత్తివేసి అట్టి నిధులను ఉచిత విద్య వైద్యం కోసం మళ్ళించాలని, ఆయన సూచించారు. మనిషి తన వైద్యానికి అప్పు చేసైనా తనను తన కుటుంబ సభ్యులను కాపాడుకోవడం కోసం తాపత్రయపడతాడని, ఉన్న కొద్దిపాటి ఆస్తిపాస్తులను ఆరోగ్యం కోసం ప్రాణం కోసం తెగ నమ్ముకుంటాడని, విద్యకు వైద్యం కొరకు తనకున్న సర్వస్వాన్ని కూడా త్యాగం చేసేందుకు వెనుక బోడని అలాంటి విద్య వైద్యం ను ప్రజలకు ఉచితంగా అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైన ఉన్నదన్న విషయాన్ని పాలకులు గమనంలోకి తీసుకోవాలని కేవలం ఓట్ల కోసం జనాకర్షణ పథకాలకు లక్షల కోట్లు వెచ్చిస్తున్న ప్రభుత్వాలు ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకొని ప్రజలకు అత్యవసరమైన విద్య వైద్యాన్ని ప్రజలకు అందుబాటులోకి తెచ్చి వారికి జీవిత భద్రత కల్పించాలని కోరారు. ప్రజలు కూడా చైతన్యం కావాలని బీరు కోసం బిర్యాని కోసం 500 రూపాయలు నోటు కోసం ఆశపడకుండా తమకోసం తమ పిల్లల భవిష్యత్తు కోసం ఆరాటపడే పార్టీలను గెలిపించాలని ముఖ్యంగా మహిళా ఓటర్లు మరింత చైతన్యవంతంగా ఆలోచన చేయాలని సమాజంలో సగభాగమైన మహిళలు కుల ఉన్మాదానికి మత ఉన్మాదానికి వ్యతిరేకంగా ఓటు వేసే విధంగా చైతన్యం కావాలి అని ఆయన విజ్ఞప్తి చేశారు. సీనియర్ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు యం వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్, వ్యవసాయ కార్మికులకు జిల్లా సహాయ కార్యదర్శి జడ వెంకన్న, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు దొంతగాని సత్యనారాయణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపనబోయిన వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

# బాలికల ఆరోగ్య సమస్యలపై అవగాహన సదస్సు





తుర్కపల్లి, మార్చి 27(తీన్మార్ న్యూస్): పిఎంశ్రీ పథకం లో భాగంగా తుర్కపల్లి మండలం, రాంపూర్ మోడల్ స్కూల్ లో బుధవారం యుక్త వయస్సు బాలికల ఆరోగ్య సమస్యలపై అవగాహన సదస్సును నిర్వహించారు.

ఈ సందర్భంగా తుర్కపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ సుధీర్ రెడ్డి విద్యార్థుల సాధికారత సాధించడం పట్ల, ఆడ పిల్లలపై వివక్షత, సెల్ ఫోన్ నిర్వహణ పట్ల నష్టాలు, బాలికల్లో రక్తహీనతపై అవగాహన తగు నివారణ చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎం.మధు ప్రకాష్, ఉపాధ్యాయురాలు ప్రసన్నకుమారి, విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.

# త్రాగు నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలి





- జిల్లా కలెక్టర్ హనుమంతు కే. జేండగే ఆదేశాలు జారీ

భువనగిరి జిల్లా ప్రతినిధి, మార్చి 27(తీన్మార్ న్యూస్): త్రాగునీటికి ఇబ్బందులు కలుగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే అధికారులను ఆదేశించారు. బుధవారం నాడు కలెక్టరేటు సమావేశ మందిరంలో ఆర్డబ్ల్యు ఎస్. ఇంజనీర్లు, డివిజనల్ పంచాయితి అధికారులు, ఎంపిడిఓలు, ఎంపిఓలతో గ్రామీణ ప్రాంతాలలో త్రాగునీటి సరఫరాపై సమీక్షిస్తూ గ్రామాలలో త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా క్షేత్రస్థాయిలో నీటి లభ్యత, సరఫరాలపై పర్యవేక్షిస్తుండాలని, పైపులైన్ల లీకేజీలను అరికట్టాలని, నీటి వృధాను అరికట్టాలని, పనిచేయని చేతి పంపులు, బోరు పంపులను వెంటనే మరమ్మత్తులు చేయించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు గంగాధర్, జిల్లా పరిషత్ సిఇఓ శోభారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.ఎ. కృష్ణన్, జిల్లా పంచాయితీ అధికారి సునంద, ఆర్.డబ్ల్యు.ఎస్. సూపరింటెండెంట్ ఇంజనీరు కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ అవార్డులు అందుకున్న టేక్మాల్ వైద్య సిబ్బంది



టేక్మల్, మార్చి 27(తీన్మార్ న్యూస్): మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ డాక్టర్ సుగుణాకర్ ఉత్తమ టీబి నోడల్ అధికారిగా, ఉత్తమ ల్యాబ్ టెక్నీషియన్ గా సాయిబాబాగౌడ్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్ చేతుల మీదుగా అవార్డుల ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నవీన్,డాక్టర్ విజయనిర్మల, అనిలా, ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ మాధురి మరియు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# వెలటూరు ఆంజనేయస్వామి దేవస్థానంలో

## నాలుగు కిలోల వెండి కిరీటం అపహరణ

- నిద్ర పోతున్న నిఘా సీసీ కెమెరాలు

వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, మార్చి 27(తీన్మార్ న్యూస్): పెద్దమందడి మండలం, వెలటూర్ గ్రామంలో, ఆంజనేయ స్వామి దేవాలయంలో సోమవారం నుండి నాలుగు కిలోల వెండి కిరీటం కనపడలేదని దేవాలయ పెద్దలు బాల్రెడ్డి, ఆర్.శ్రీనివాస్ రెడ్డి, సుంకర యాదయ్య, స్థానిక పోలీసుల ఫిర్యాదు చేశారు. స్థానిక పెద్దమందడి ఎస్ఐ ఈ.శివకుమార్ వివరణ త్వరగా, వెల్టూరు ఆంజనేయ స్వామి టెంపుల్ లో, నాలుగు కిలో వెండి కిరీటం దొంగతనం జరిగిందని ఫిర్యాదు ఇచ్చినా మాట వాస్తమేనని, దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ శివకుమార్ తెలిపారు. వెల్టూరు గ్రామాం చుట్టూ నిఘా నీడలో సీసీ కెమెరాలు ఉన్న, అప్పటి ఎస్పీ అపూర్వరావు లాంఛనంగా ప్రారంభించిందని, ఒక నెలరోజులు నడిచిన నిగా నేత్రాలు ఇప్పటివరకు నిద్రపోతున్నాయని, పట్టించుకున్న వారే కరువయ్యారని గ్రామస్తులు తెలిపారు. గ్రామంలో చిన్న చిన్న దొంగతనం జరిగిన, పట్టుకోడానికి సీసీ కెమెరాలు ఉన్న అలంకరణ ప్రాయంగా ఉన్నాయని, వీటి గురించి పట్టించుకునే నాధుడే కరువయ్యాడని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, నిఘా నేత్రాలు నిద్రపోతున్న సందర్భంగా తక్షణమే స్పందించి, సీసీ కెమెరాలు గ్రామములో పనిచేసే విధంగా ఏర్పాటు చేయ్యాలని ప్రజా ప్రతినిధులు, అధికారులు తక్షణమే స్పందించాలని గ్రామస్తులు కోరుచున్నారు. పెద్దమందడి మండల పరిధిలో, ప్రతి గ్రామంలో దొంగతనాలు అరికట్టెందుకు అప్పట్టి జిల్లా ఎస్ స్పీ అపూర్వరావు లంచానంగా సీసీ కెమెరాలు ప్రారంభించిన, నాలుగు రోజుల ముచ్చటకే పరిమిత మాయ్యాయి. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు నిద్రపోతున్న నిఘా కెమెరాలు విషయం లో స్పందించి, పని చేసే విదంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుచున్నారు.



# అసంఘటిత కార్మికులకు కనీస వేతనం చెల్లించాలి

## సీఐటీయూ నాయకులు అర్జున్



అశ్వారావుపేట : షెడ్యూల్ పరిశ్రమలలో పనిచేసే వివిధ రకాల కార్మికులకు కనీస వేతనాలు సవరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందని ఈ నోటిఫికేషన్ లో తక్కువ వేతనాలు ప్రభుత్వం ప్రతిపాదించడం కార్మికులకు తీవ్ర అన్యాయమని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ ఆవేదన వ్యక్తం చేసారు.

ప్రభుత్వ నిబంధనల ప్రకారం శాస్త్రీయంగా కనీస వేతనాలు నిర్ణయించాలని మండలంలోని నర్సరీలు, పెట్రోల్ బంకులు, విద్యాసంస్థలు,

దుకాణాలు లో పనిచేసే కార్మికులకు మెరుగైన వేతనాలు పెంచి జీవో విడుదల చేయాలని కోరుతూ బుధవారం కరపత్రం ప్రచారం సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ పాత జీవోల కు మూల వేతనం కు వీ.డి.ఏ పాయింట్లు కలిపి చాలీ చాలని వేతనం ప్రతిపాదించారు ఆనీ ఇప్పటికే కార్మికులు ఈ వేతనాలు పొందుతున్నారని కొత్తగా ప్రభుత్వం పెంచి ప్రతిపాదించింది ఏమీ లేదని ఎద్దేవా చేసారు. వీటిపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ ప్రతి కార్మికుడు వ్యక్తిగతంగా దరఖాస్తులు జిల్లా కార్మిక శాఖ అధికారులకు పంపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఏసు,రాంబాబు, రవి,దుర్గ,ప్రసాద్,జ్యోతి,కోటి, చెన్నారావు,సాయి తదితరులు పాల్గొన్నారు.

# పంటలను కాపాడేందుకు ప్రాజెక్టుల గేట్లు ఎత్తాలి

## : కొత్త ప్రభాకర్ రెడ్డి



మెదక్ : కాంగ్రెస్ ప్రభుత్వంతోనే కరువొచ్చిందని, ఎండిన పంట పొలాలకు నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మెదక్ జిల్లా నార్సింగి మండలంలోని నర్సంపల్లి తండాలో ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నో సంవత్సరాల నుంచి వ్యవసాయం మీద ఆధారపడి బతికే రైతు కుటుంబాలు పంటలు ఎండిపోవడంతో ఎంతో నష్టపోయారన్నారు. పంట పొలాలను కాపాడటానికి ప్రాజెక్టుల గేట్లు ఎత్తాలని, అది మరిచి ప్రతిపక్ష నాయకులను చేర్చుకోవడానికి పార్టీ గేట్లు ఎత్తుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుభరోసా, రుణమాఫీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం వచ్చిన తర్వాత మరి కరెంటు కూడా సక్రమంగా రావట్లేదు ..ఇప్పటికైనా నీళ్లు విడిచి పంటలను కాపాడాలన్నారు. ఎండిపోయిన పంటలకు ఎకరానికి 15 వేల రూపాయలు పరిహారం అందించాలన్నారు. మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్ నుంచి పంట పొలాలకు నీళ్లను విడుదల చేసి వాగు వంకలు, చెరువు కుంటలు నింపాలని డిమాండ్ చేశారు.

# అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలను అమలు చేయాలి

## – ప్రజాసంఘాల నాయకులు




నవతెలంగాణ–మల్హర్ రావు : అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలైన సబ్సిడీ గ్యాస్,జీరో విద్యుత్ బిల్లు,ఇందిరమ్మ ఇండ్లు తదితర ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల నాయకులు అక్కల బాపు యాదవ్,పీక కిరణ్,దయ్యం పోచయ్య డిమాండ్ చేశారు.

బుధవారం మండలంలోని కొయ్యూరు గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన దరఖాస్తులను మండల గ్రామపంచాయతీ కార్యదర్శులు,ప్రయివేటు ఆపరేటర్లు ఆన్లైన్ చేయక పోవడం వల్ల లబ్ధిదారులు కరెంట్ సబ్సిడీ, గ్యాస్ సబ్సిడీ కోల్పోయారని ఆరోపించారు.

పేద ప్రజలకు ఆరు గ్యారంటీల పేరుతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అమలు చేయాలనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఫిబ్రవరి నెలలో లబ్ధిదారుల నుండి పెద్ద ఎత్తున దరఖాస్తు లు తీసుకుందని, కాని మండల గ్రామపంచాయతీ కార్యదర్శులు,ఆపరేటర్ల తప్పిదాలు చేసి దరఖాస్తులను సరిగా ఆన్లైన్ చేయకపోవడం వల్ల లబ్ధిదారులు ప్రభుత్వ సబ్సిడి లను కోల్పోయారని మండిపడ్డారు.గ్రామపంచాయతీ కార్యదర్శుల,ఆపరేటర్ల నిర్లక్ష్యం వల్ల లబ్ధిదారులు మళ్ళీ దరఖాస్తులు మండల కార్యాలయంలో అందజేయడం వల్ల జిరాక్స్ రవాణా ఖర్చులు భరిస్తూ ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ప్రజా పాలన కాదు ఈ ప్రభుత్వానికి ప్రజలంటే నిర్లక్ష్యమని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గ్రామపంచాయతీ కార్యదర్శులు,ఆపరేటర్లు దరఖాస్తులను ఆన్లైన్ చేయకుండా నిర్లక్ష్యం చేసిన దానిపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. అర్హులైన లబ్ధిదారులకు సబ్సిడీ అందేవిధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# యువకుడు ఆత్మహత్య..ఆస్పత్రిలో సూసైడ్ నోట్..



హైదరాబాద్ : నిర్మల్ జిల్లా కేంద్రంలోని శివాజీ చౌక్ వద్ద శాస్త్రినగర్ లో గల ఒక ప్రయివేటు ఆస్పత్రిలో కాంపౌండర్ గా పనిచేసే లక్ష్మణ్ అనే 25ఏళ్ల యువకుడు ప్రేమ విఫలమై ఆస్పత్రిలో సూసైడ్ నోట్ రాసి గుర్తుతెలియని పదార్థం తీసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. దీంతో మృతుడి బంధువులు ఆస్పత్రి వద్ద ఆందోళనకు దిగారు. మృతుడు లోకేశ్వరం మండలం బాగాపూర్ గ్రామానికి చెందిన లక్ష్మణ్. మూడు నెలల కాలం నుండి ఆస్పత్రిలో కాంపౌండర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. ఇదే ఆస్పత్రిలో పనిచేస్తున్న యువతితో కొంతకాలం నుండి ప్రేమ వ్యవహారం నడుస్తుండగా ఆ యువతి ఈమధ్య మరో వ్యక్తితో సన్నిహితంగా ఉండడాన్ని చూసి జీర్ణించుకోలేక ఆత్మహత్యకు పాల్పడ్డట్టు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సూసైడ్ నోట్ ఆధారంగా ఆత్మహత్యకు ప్రేమ వ్యవహారమే కారణమని పోలీసులు నిర్ధారణకు వచ్చి ఆస్పత్రిలోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించారు. అర్ధరాత్రి ఆత్మహత్యకు పాల్పడితే ఉదయం వరకు తమకు ఎందుకు సమాచారం ఇవ్వలేదని కుటుంబ సభ్యులు ఆస్పత్రి ముందు ఆందోళనకు దిగారు. లక్ష్మణ్ ఆత్మహత్య చేసుకున్నాడా లేక చంపి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారా అని బంధువులు ఆస్పత్రి యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ మండిపడ్డారు. ఈ సందర్భంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# 'వార్డుల వారిగా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం'



తుర్కయంజాల్: తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో గల అన్ని వార్డుల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తుర్కయంజాల్ మున్సిపాలిటీ 8వ వార్డు కౌన్సిలర్ మర్రి మాధవి మహేందర్ రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాంరెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం మున్సిపాలిటీ 8వ వార్డులో కమిషనర్ బి.సత్యనారాయణరెడ్డితో కలిసి అరుంధతి కాలనీ, బృందావన్ కాలనీ, వైట్ ఫీల్డ్, సరిగమ సిటీ తదితర కాలనీలల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్బంగా కౌన్సిలర్ మాధవి మహేందర్ రెడ్డి, కమిషనర్ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగించకుండా ప్రతి ఒక్కరూ జూట్ బ్యాగులను ఉపయోగించాలని సూచించారు. మున్సిపల్ పరిధిలో ఇంటింటికీ చెత్త సేకరించే ఆటోలోనే తడి చెత్త, పొడి చెత్త వేర్వేరుగా ఇవ్వాలని, ప్రజలు చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయకూడదన్నారు. ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో రోడ్డుకు ఇరువైపులా పొదలను తొలగించుట, గుంతలను పూడ్చుట, రోడ్లను చదును చేయుట, ప్లాస్టిక్ సేకరణ, రోడ్లను శుభ్ర పరుచుట, కాలనీలల్లో దోమల నివారణకు ఫాగింగ్ చేయుట,

దోమల లార్వ ను నియంత్రించే రసాయనలను పిచికారి చేయుట వంటి కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఈఈ హరీష్, నగేష్, జవాన్ మధు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# తాగునీటికి ఇబ్బందుల్లేవు

## – ఆందోళన చెందాల్సిన అవసరం లేదు : సీఎస్ శాంతి కుమారి



హైదరాబాద్: గతేడాది మాదిరిగానే ఈ సంవత్సరం కూడా రాష్ట్రంలోని మూడు ప్రధాన రిజర్వాయర్లలో సరిపడా నీటి లభ్యత ఉన్నందున ప్రస్తుత వేసవిలో తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేవని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి స్పష్టం చేశారు. రాష్ట్రంలో తాగునీటి సరఫరాపై జిల్లా కలెక్టర్లతో మంగళవారం సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌ద్వారా సమీక్షించారు. రాష్ట్ర పురపాలక , పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, మున్సిపల్ శాఖ డైరెక్టర్ దివ్య, జలమండలి ఎండి సుదర్శన్ రెడ్డి తదితర అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ రాష్ట్రంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ఇప్పటికే "సమ్మర్ యాక్షన్ ప్లాన్" ను రూపొందించి జిల్లాలకు తగినన్ని నిధులను విడుదల చేశామని తెలిపారు. ఇప్పటికే బోరు బావుల ఫ్లషింగ్, పైపుల మరమ్మతులు పూర్తయ్యాయని చెప్పారు. నిర్వహణ పరమైన లోపాలను ఎప్పటికప్పుడు వెంటనే సవరించి నిరంతర నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్లకు సూచించారు. ప్రతీ రోజు గ్రామాలు, పట్టణాలలో తాగునీటి సరఫరాపై సంబంధిత క్షేత్ర స్థాయి అధికారులు, నోడల్ అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించాలని ఆదేశించారు. వేసవి కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మంజూరు చేసిన పనులన్నీ సకాలంలో పూర్తి చేసేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రధానంగా ఆపరేషన్, మెయింటెనెన్స్‌లపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఇతర రాష్ట్రాల్లో ఎదురవుతున్న తాగునీటి సమస్యను మన రాష్ట్రానికి కూడా అన్వయిస్తూ పత్రికల్లో ఆందోళనకరమైన వార్తా కథనాలు వస్తున్నాయని సీఎస్ ఈ సందర్భంగా తెలిపారు. అయితే రాష్ట్రంలో ఈసారి లోటు వర్షపాతం ఉన్నా, ఇక్కడి ప్రధాన జలాశయాలు ఎస్ఆర్ఎస్పీ, శ్రీపాద ఎల్లంపల్లి, నాగార్జున సాగర్‌లలో గతేడాది మాదిరిగానే నీటి మట్టాలున్నాయని వివరించారు. అందువల్ల ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. అయినప్పటికీ ప్రత్యామ్నాయ ఏర్పాట్లను కూడా రూపొందించుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. కొన్ని మున్సిపాలిటీలు, గ్రామాల్లో నిర్వహణపరంగా లోపాలొచ్చాయనీ, వీటిని వెంటనే పరిష్కరించాలని వివరించారు. . నీటి సమస్యలపై వివిధ మాధ్యమాల ద్వారా వచ్చే వార్తలపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ఆదేశాలిచ్చారు. ఏప్రిల్ రెండో వారం అనంతరం రిజర్వాయర్ల నుండి ఎమర్జెన్సీ పంపింగ్‌ను చేపడతామని శాంతికుమారి తెలిపారు. హైదరాబాద్ మహా నగరంలో కూడా సరిపడా నీటిని సరఫరా చేస్తున్నామనీ, అయితే, కమర్షియల్ అవసరాల నిమిత్తం డిమాండ్ ఎక్కువగా ఉందని జలమండలి అధికారులు తెలిపారు.

# రామారెడ్డి మండలాన్ని, కామారెడ్డి నియోజకవర్గంలో కలపండి

## – ప్రజల సౌలభ్యం కోసం పార్టీలకతీతంగా పోరాడుదాం

## – జిల్లా పరిషత్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్, సీనియర్ నాయకులు: నా రెడ్డి మోహన్ రెడ్డి, గిరెడ్డి మహేందర్ రెడ్డి



రామారెడ్డి : పరిపాలన సౌలభ్యం కోసం, ప్రజల ఆకాంక్ష మేరకు రామారెడ్డి మండలంలోని ఎల్లారెడ్డి నియోజకవర్గ గ్రామాలను కామారెడ్డి నియోజకవర్గంలో కలపడానికి పార్టీలకతీతంగా, యువజన సంఘాలు, ప్రజా సంఘాలు, ప్రజలు ముందుకు వచ్చి పోరాడుదామని జిల్లా పరిషత్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గిరెడ్డి మహేందర్ రెడ్డి విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఎల్లారెడ్డి పట్టణం రామారెడ్డి మండల ప్రజలకు దాదాపు 100 కిలోమీటర్లు ఉన్నందున ప్రజలు ప్రజా ప్రతినిధులును కలవడానికి ఇబ్బందిగా ఉందని, ఎన్నికల సమయంలో ఇస్సన్నా పల్లి కాలభైరవ స్వామి ఈశాన్య మూలన ఉన్నాడని పార్టీలకతీతంగా పూజలు చేసి ఎన్నికల ప్రచారం చేస్తున్నారే గాని, అభివృద్ధికి నోచుకోవటం లేదని, కామారెడ్డి, ఎల్లారెడ్డి నియోజక వర్గ గ్రామాలు కలిపి ఉండటంతో ఇరువురు ఎమ్మెల్యే మండలాభివృద్ధికి గత పది సంవత్సరాల నుండి అంతంత మాత్రమే ప్రయత్నించారని, మండల ప్రజలకు 15 నుండి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న జిల్లా కేంద్రం కామారెడ్డికి ప్రతి పనికి వెళ్తుంటారని, మండల ప్రజలు ప్రభుత్వ సేవలు వినియోగించుకోవడానికి అధికారులను, ప్రజా ప్రతినిధులను కలవడానికి సులభత రంగా ఉంటుందని పేర్కొన్నారు. త్వరలో అన్ని రాజకీయ, సామాజిక, యువజన సంఘాలతో పాటు మేధావులను కలిసి కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు.

# సాగునీటి కోసం రైతుల ఆందోళన

## – కాలువలకు నీరిచ్చి పంటలను కాపాడాలని డిమాండ్

## – అధికారుల హామీ



మంథని/గంగాధర: సాగు నీరు లేక పంటలు ఎండిపోతున్నాయని.. కాలువలకు నీరు విడుదల చేసి ఆదుకోవాలంటూ రైతులు మంగళవారం మంథని, గంగాధర మండలాల్లో ఆందోళన చేశారు. కొద్ది రోజుల్లో చేతికొచ్చే సమయంలో పొలాలు వాడుబడుతున్నాయని, పెట్టిన పెట్టుబడి, చేసిన కష్టం మట్టిపాలవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి వెంటనే నీరు విడుదల చేయాలని కోరారు. ఉన్నతాధికారులకు చెప్పి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. వివరాలిలా ఉన్నాయి..

ఎస్సారెస్పీ కాలువల ద్వారా సాగునీరు విడుదల చేసి పంటలను కాపాడాలని డిమాండ్ చేస్తూ పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోని పోచమ్మవాడ, మల్లెపల్లి గ్రామాల రైతులు మంథని గోదావరిఖని–ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టారు. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి పంటలు సాగు చేస్తే.. వరి పొట్ట దశకు వచ్చిన సమయంలో నీటి కష్టాలు మొదలయ్యాయని.. కాలువల ద్వారా సాగునీరు అందించకుంటే తీవ్రంగా నష్టపోతామని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు సాగునీరు విడుదల చేస్తామంటేనే తాము పంటలు సాగు చేశామన్నారు. కానీ ఇప్పుడు సాగునీరు ఇవ్వడం లేదన్నారు. వెంటనే అధికారులు, ప్రభుత్వం స్పందించి సాగునీరు అందించి పంట పొలాలను కాపాడాలని డిమాండ్ చేశారు. సమస్యలను సంబంధిత అధికారులకు వివరిస్తామని, రైతులకు నీళ్లు అందేలా చూస్తామని మంథని సీఐ హామీ ఇచ్చినప్పటికీ రైతులు ఆందోళన విరమించలేదు. ఈఈ బలరాం సంఘటన స్థలానికి చేరుకొని సంబంధిత పైఅధికారులతో మాట్లాడి సాగునీరు అందేలా చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో రైతులు రాస్తారోకో విరమించారు.

**కరీంనగర్ జిల్లా గంగాధర**

వరద కాల్వకు నీరు విడుదల చేయాలంటూ కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కురిక్యాల–కొండన్నపల్లి వరద కాల్వ బ్రిడ్జిపై రైతులు ధర్నా చేపట్టారు. ప్రభుత్వంతోపాటు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తక్షణమే స్పందించి వరద కాలువకు నీరు విడుదల చేయించాలని డిమాండ్ చేశారు. నీరివ్వకుంటే పంటలు ఎండిపోతాయని, తాము పడిన శ్రమ, పెట్టుబడులు కోల్పోవల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

# జిల్లాలో వ్యాధి నిరోధక టీకా స్పెషల్ డ్రైవ్..

సూర్యాపేట కలెక్టరేట్: గేదెలు, తెల్లజాతి పశువులు, గొర్రెలు, మేకల యజమానులు గాలికుంటు వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని పశు వైద్యాధికారులు సూచిస్తున్నారు. మూడు నెలలలోపు,చూడి పశువులు మినహా మిగిలిన వాటన్నింటికి గ్రామాల వారీగా వెళ్లి టీకాలు వేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు కార్యక్రమం కొనసాగుతుంది. ఈ వైరస్ ఎండాకాలంలో 14 రోజుల వరకు, చలికాలంలో నాలుగు వారాల వరకు జీవిస్తుంది. ఈ వ్యాధి సోకిన పశువుల నుంచి ఇతర పశువులకు గాలి ద్వారా, పశువుల పాకలో ఉపయోగించే పరికరాల కూడా వ్యాప్తి చెందుతుంది.వ్యవసాయానికి అనుబంధంగా పాడి పరిశ్రమతో ఆర్థికంగా బలపడుతున్న రైతులు నష్ట పోకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రతి సంవత్సరం రెండుసార్లు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయిస్తున్నారు. జిల్లాలో ఈ నెల15వ తేదీ నుంచి ఏప్రిల్ 14 వరకు ఈ టీకాలను అందుబాటులో ఉంచి వేస్తున్నారు.జిల్లాలో గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమం ముమ్మరంగా సాగు తోంది. జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఏ. కుమారస్వామి ఆధ్వర్యంలో తెల్ల, నల్ల జాతి పశు వులకు (ఆవులు, గేదెలు) వైద్యులు, వైద్య సిబ్బంది కలిసి టీకాలు వేస్తున్నారు.గ్రామాల్లో ముందస్తు టమక వేస్తూ రైతులను అప్రమత్తం అయ్యేలా చేస్తున్నారు. మండలాల వారీగా పశువుల సంఖ్యను లెక్క వేసిన పశు సంవర్ధక శాఖ అధికారులు.అందుకు తగ్గట్టుగా బృందాలను ఏర్పాటు చేశారు. 2.29 లక్షల టీకా డోస్లు జిల్లాకు చేరుకోగా, కోల్డ్ స్టోరేజీలో భద్ర పరిచారు. గ్రామాల వారీగా షెడ్యూల్ ప్రకారం ప్రతీరోజు ఉదయం 6 గంటల నుంచి చల్లదనాన్ని బట్టి ఉదయం 11 గంటల వరకు పశువులకు టీకాలు వేస్తున్నారు. పశువులు ఉన్న ప్రతి రైతు ఉచిత టీకా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకునేలా పశుసంవర్ధక శాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. వ్యాధి సోకిన పశువుల నుంచి ఇతర పశువులకు గాలి ద్వారా వ్యాప్తి చెందుతుంది.కనుక రైతులు గమనించవలసింది.రైతు వద్ద ఉన్న ప్రతి పశువుకి ట్యాగు ఉండేలా చూసుకోవాలి.

# కేటీఆర్ పై కేసు ?



కంటేశ్వర్: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై నిరాధారమైన తప్పుడు ఆరోపణలు చేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై చట్టపరంగా చర్యలు తీసుకోవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ నిజామాబాద్ 1 టౌన్ లో టీపీసీసి ఉపాధ్యక్షులు రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తహెర్ బిన్ హందన్, టీపీసీసీ మాజీ అధికార ప్రతినిధి విద్యాసాగర్ కలిసి మెమొరాండం ఇవ్వడం జరిగింది. వీరితో పాటు అంతరెడ్డి విజయ్ పాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాహేర్ బిన్ హందన్ మాట్లాడుతూ.. నిన్న బీఆర్ఎస్ భవన్ లో జరిగిన సికింద్రబాద్ లోక్ సభ నియోజకవర్గ సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ..' మున్సిపల్ శాఖను తన వద్దనే ఉంచుకున్న సి.ఎం.రేవంత్ రెడ్డి మూడు నెలలుగా డబ్బులు ఇస్తేనే బిల్డింగ్లకు అనుమతులు మంజూరు చేస్తున్నారు. అలా వసులు చేసిన రూ. 2,500 కోట్లను డిల్లీకి పంపించారు. ఓవైపు ఇసుక దందా, రైస్ మిల్లర్లను మరోవైపు బిల్డర్లు రియాల్టర్లను బెదిరిస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారు. కత్తెర పెట్టుకొని జేబు దొంగలా తిరుగుతున్నారు అంటూ ఆరోపించరని, అభూతకల్పనలతో కేవలం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి న అప్రతిష్టపాలు చేయాలనే దురుద్దేశ్యంతో ఇలా లేనివి ఉన్నట్లు బహిరంగముగా ఆరోపించడము, రైస్ మిల్లర్లు, ఇసుక దందా, బిల్డర్లను, రియాల్టర్లను బెదిరించి డబ్బులు వసూలు చేసినట్లు ఊహాజనితమైన విధంగా బాధ్యతాయుతమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై నిరాధారమైన ఆరోపణలు చేయడం రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా చాలా ప్రమాదకరం అని, కాబట్టి కె.టి.రామారావును విచారణ నిమిత్తమై వెంటనే అరెస్టు చేసి పై విషయాలను రుజువుపరచవలసిందిగా, లేని పక్షంలో తప్పుడు ఆరోపణలు చేసిన అతని పై చట్టపరంగా తగిన కఠిన చర్యలు తీసుకొనగలరని తహెర్ బిన్ హందన్ డిమాండ్ చేశారు.

# ఐపీఎల్ మ్యాచ్ కు ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు

**- వివిధ ప్రాంతాల నుంచి ఉప్పల్‌కు 60 స్పెషల్ బస్సులు**

**- నేడు సన్‌రైజర్స్ హైదరాబాద్- ముంబయి ఇండియన్స్ జట్ల మధ్య పోరు**





సిటీ: హైదరాబాద్ నగరంలో నేటి నుంచి ఐపీఎల్ సందడి మొదలుకానుంది. బుధవారం సాయంత్రం ఉప్పల్ స్టేడియం వేదికగా సన్ రైజర్స్ హైదరాబాద్-ముంబయి ఇండియన్స్ జట్ల మధ్య మ్యాచ్ జరగనుంది. హైదరాబాద్ సొంతగడ్డపై తొలి మ్యాచ్ కావడంతో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్యాన్స్ ఎంతో ఉత్సాహంతో ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో క్రికెట్ ప్రియులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి ఉప్పల్ స్టేడియానికి టీఎస్ ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడపాలని నిర్ణయించింది. హైదరాబాద్‌లోని 24 డిపోల పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి స్టేడియానికి 60 ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్టు టీఎస్‌ఆర్టీసీ గ్రేటర్ హైదరాబాద్ జోన్ ఈడీ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ అవకాశాన్ని క్రికెట్ అభిమానులు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు ఇదే విషయాన్ని ఎక్స్(ట్వీట్టర్) వేదికగా టీఎస్‌ఆర్టీసీ ఎండీ సజ్జనార్ సైతం ప్రకటించారు. బుధవారం సాయంత్రం 6 గంటలకు నగరంలోని వివిధ డిపోల నుంచి బస్సులు ప్రారంభమై.. తిరిగి రాత్రి 11:30 గంటలకు స్టేడియం నుంచి బయలుదేరుతాయి. వచ్చే నెల 5వ తేదీన జరిగే మ్యాచ్‌కు సైతం ఇవే సర్వీసులను యథావిధిగా నడపనున్నారు. ఆర్టీసీ బస్సుల్లో క్షేమంగా, సురక్షితంగా ఉప్పల్ స్టేడియానికి చేరుకోవాలని, ప్రయివేట్ వాహనాల్లో ప్రయాణించి ట్రాఫిక్, పార్కింగ్ ఇబ్బందుల్లో పడొద్దని ఆర్టీసీ అధికారులు సూచిస్తున్నారు. మ్యాచ్ అనంతరం క్రికెట్ వీక్షకులకు అవసరమైన సూచనలు చేయడానికి స్టేడియం వద్ద ఉప్పల్, బడంగ్‌పేట్, హయత్‌నగర్-1కు చెందిన డిపో మేనేజర్లను ఇన్‌చార్జీలుగా నియమించారు. ఇతర ఎదైనా సమాచారం కోసం కోఠి, రెతిఫైల్‌లో ప్రత్యేక సహాయ కేంద్రాలు కూడా ఏర్పాటు చేశారు.

మెట్రో అదనపు సర్వీసులు..

ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌ను దృష్టిలో పెట్టుకుని మెట్రో రైళ్లను అర్ధరాత్రి వరకు నడపనున్నారని సమాచారం. రాత్రి 7.30 గంటలకు మొదలయ్యే మ్యాచ్‌ను చూసేందుకు మధ్యాహ్నం నుంచే ప్రేక్షకులు స్టేడియం వద్దకు చేరుకునే అవకాశం ఉంది. మ్యాచ్‌కు 3 గంటల ముందు నుంచే ప్రేక్షకులను స్టేడియంలోకి అనుమతి ఇవ్వనున్నట్టు పోలీసులు చెబుతున్నారు. దీంతో మధ్యాహ్నం 12.30 నుంచే రైళ్ల ఫ్రీక్వెన్సీని మెట్రో అధికారులు పెంచనున్నారు. ఎప్పటిలాగే నాగోల్-అమీర్‌పేట మార్గంలో ఎక్కువ సంఖ్యలో రైళ్లను నడుపనున్నారు. అయితే దీనిపై మెట్రో అధికారులు ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.

# ఫోన్ ట్యాపింగ్‌తో నాకు సంబంధం లేదు

**- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**



హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్‌తో తనకు సంబంధం లేదని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ

ఈ కేసులో నిందితుడిగా ఉన్న డీఎస్పీ ప్రణీత్ రావుతో తనకు ఎలాంటి బంధుత్వం లేదని స్పష్టం చేశారు. ఆయన బంధువులు కొంత మంది తమ గ్రామంలో ఉన్నారని తెలిపారు. అంతకు మించి అతడితో తనకెలాంటి పరిచయం లేదని పేర్కొన్నారు. కొంత మంది కావాలని తనను ఈ కేసులో ఇరికించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తనపై ఫిర్యాదు చేసిన చరణ్ చౌదరి, ఎన్ఆర్ఐ విజరుల మద్య ఉన్న లావాదేవీల్లోకి తనను లాగడం సరికాదన్నారు. చరణ్ చౌదరి బీజేపీలో ఉంటూ భూ కబ్జాలు, అక్రమాలకు పాల్పడుతుంటే పార్టీ నుంచి సస్పెండ్ చేశారని తెలిపారు. అతనిపై వివిధ పోలీస్ స్టేషన్లలో అనేక కేసులున్నాయని గుర్తు చేశారు. నలభై ఏండ్ల రాజకీయ జీవితంలో ఏనాడు ఎలాంటి మచ్చ తనపై పడలేదన్నారు. పార్టీ మారాలంటూ కొందరు తనపై ఒత్తిడి తెస్తున్నారని వాపోయారు. ఓటుకు నోటు కేసు గురించి తనకేమీ తెలియదని ఈ సందర్భంగా ఎర్రబెల్లి తెలిపారు.

# జిల్లాలో వ్యాధి నిరోధక టీకా స్పెషల్ డ్రైవ్..

**- గాలికుంటు వ్యాధితో రైతులు అప్రమత్తంగా ఉండాలి.**

**- 63 బృందాలు,జిల్లాలో 2.29 లక్షల జీవాలు..**

**- కోల్డ్ స్టోరేజీలో టీకా డోస్ల నిలువ..**

**- ఉచిత టీకాను సద్వినియోగం చేసుకోవాలి.**

సూర్యాపేట కలెక్టరేట్: గేదెలు, తెల్లజాతి పశువులు, గొర్రెలు, మేకల యజమానులు గాలికుంటు వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని పశు వైద్యాధికారులు సూచిస్తున్నారు. మూడు నెలలలోపు,చూడి పశువులు మినహా మిగిలిన వాటన్నింటికి గ్రామాల వారీగా వెళ్లి టీకాలు వేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు కార్యక్రమం కొనసాగుతుంది. ఈ వైరస్ ఎండాకాలంలో 14 రోజుల వరకు, చలికాలంలో నాలుగు వారాల వరకు జీవిస్తుంది. ఈ వ్యాధి సోకిన పశువుల నుంచి ఇతర పశువులకు గాలి ద్వారా, పశువుల పాకలో ఉపయోగించే పరికరాల కూడా వ్యాప్తి చెందుతుంది.వ్యవసాయానికి అనుబంధంగా పాడి పరిశ్రమతో ఆర్థికంగా బలపడుతున్న రైతులు నష్ట పోకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రతి సంవత్సరం రెండుసార్లు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయిస్తున్నారు. జిల్లాలో ఈ నెల15వ తేదీ నుంచి ఏప్రిల్ 14 వరకు ఈ టీకాలను అందుబాటులో ఉంచి వేస్తున్నారు.జిల్లాలో గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమం ముమ్మరంగా సాగు తోంది.జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఏ. కుమారస్వామి ఆధ్వర్యంలో తెల్ల, నల్ల జాతి పశు వులకు (ఆవులు, గేదెలు) వైద్యులు, వైద్య సిబ్బంది కలిసి టీకాలు వేస్తున్నారు.గ్రామాల్లో ముందస్తు టమక వేస్తూ రైతులను అప్రమత్తం అయ్యేలా చేస్తున్నారు. మండలాల వారీగా పశువుల సంఖ్యను లెక్క వేసిన పశు సంవర్ధక శాఖ అధికారులు.అందుకు తగ్గట్టుగా బృందాలను ఏర్పాటు చేశారు. 2.29 లక్షల టీకా డోస్లు జిల్లాకు చేరుకోగా, కోల్డ్ స్టోరేజీలో భద్ర పరిచారు. గ్రామాల వారీగా షెడ్యూల్ ప్రకారం ప్రతీరోజు ఉదయం 6 గంటల నుంచి చల్లదనాన్ని బట్టి ఉదయం 11 గంటల వరకు పశు వులకు టీకాలు వేస్తున్నారు. పశువులు ఉన్న ప్రతి రైతు ఉచిత టీకా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకునేలా పశుసంవర్ధక శాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

వ్యాధి సోకిన పశువుల నుంచి ఇతర పశువులకు గాలి ద్వారా వ్యాప్తి చెందుతుంది.కనుక రైతులు గమనించవలసింది.రైతు వద్ద ఉన్న ప్రతి పశువుకి ట్యాగు ఉండేలా చూసుకోవాలి.పశువుకి ట్యాగ్ లేకుంటే ప్రభుత్వం తరఫునుంచి వచ్చే సదుపాయాలను రైతు పొందలేరు.



# ఐపీఎల్ మ్యాచ్‌లకు పటిష్ట భద్రత

**- మ్యాచ్‌కు 3 గంటల ముందు నుంచే అనుమతి**

**- 2800 మందితో భారీ బందోబస్తు**

**- 360 సీసీ కెమెరాలతో ప్రత్యేక నిఘా**

**- పోకిరీల ఆగడాలను అరికట్టేందుకు రంగంలోకి షీ టీమ్స్**

**- రాచకొండ సీపీ తరుణ్ జోషీ**



సిటీ: ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో ఐపీఎల్ -17 షెడ్యూల్‌లో భాగంగా ఈ నెల 27, వచ్చే నెల 5న రాత్రి జరిగే మ్యాచ్‌లకు పోలీసులు పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. బందోబస్తులో 2,800 మంది పోలీసులుంటారని రాచకొండ సీపీ తరుణ్ జోషీ తెలిపారు. 360 సీసీ కెమెరాల నిఘా మధ్య ఐపీఎల్ మ్యాచ్‌ల నిర్వహణ కొనసాగుతుందన్నారు. మెడికల్ టీమ్స్‌తోపాటు అంబులెన్స్, అగ్నిమాపక సిబ్బందిని అందుబాటులో ఉంచామన్నారు. బుధవారం(నేడు) రాత్రి సన్ రైజర్స్ %--% ముంబయి ఇండియన్స్ మధ్య తొలి మ్యాచ్ జరగనున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మంగళవారం ఉప్పల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ పద్మజతో కలిసి సీపీ మాట్లాడారు.

ఐపీఎల్ -17 షెడ్యూల్‌లో భాగంగా ఉప్పల్ స్టేడియంలో ఏడు మ్యాచ్‌లు జరగనున్నాయని తెలిపారు. ఆక్టోపస్, ఆర్మ్‌డ్ రిజర్వుడ్, ట్రాఫిక్, సీసీఎస్, ఎస్‌వోటీ, లా అండ్ ఆర్డర్‌తోపాటు ఇతర సెక్యూరిటీ వింగ్‌లను రంగంలోకి దించామన్నారు. అదనంగా బాంబ్, డాగ్ స్క్వాడ్స్‌లను ఉపయోగిస్తున్నామని తెలిపారు. మొత్తం 2800 మంది పోలీస్ సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. రాత్రి 7:30 గంటల నుంచి మ్యాచ్‌లు కొనసాగుతాయన్నారు. మ్యాచ్‌లకు 3 గంటల ముందు నుంచి లోపలికి పంపిస్తారన్నారు. ప్రత్యేకంగా స్టేడియంలో జాయింట్ కమాండ్ కంట్రోల్ రూం ఏర్పాటు చేశామన్నారు. ప్రతి ఒక్కరిపైనా నిఘా ఉంటుందన్నారు. పోకిరీల ఆగడాలను అరికట్టేందుకు షీ టీమ్స్ ఉంటాయని చెప్పారు. వివిధ ప్రాంతాల్లో ఫ్రీ పార్కింగ్ ఏర్పాటు చేశామన్నారు. ఆటగాళ్లకు, వీవీఐపీలతోపాటు ప్రేక్షకులకు వేర్వేరుగా ప్రవేశ ద్వారాలు ఉన్నాయని తెలిపారు. పాసులు కలిగిన వారు పోలీసుల సూచనల మేరకు పార్కింగ్ ప్రాంతాల్లో వాహనాలను పార్క్ చేయాలన్నారు. ఐపీఎల్ మ్యాచ్‌లో బ్లాక్‌లో టికెట్ విక్రయించే వారిపై ప్రత్యేక నిఘా పెట్టామన్నారు. టికెట్లు కలర్ జీరాక్స్ తీసుకొస్తే చర్యలు తప్పవన్నారు. ఎవరైనా బ్లాక్‌లో టికెట్లు విక్రయించడం.. పార్కింగ్ ఫీజ్ వసూలు చేసినట్టు తెలిస్తే వెంటనే డయల్ 100 లేదా రాచకొండ వాట్సాప్‌లో సమాచారం ఇవ్వాలని సీపీ కోరారు. మొబైల్ ఫోన్లు, బ్లూ టూత్‌లకు మినహా ఎలక్ట్రానిక్ వస్తువులను స్టేడియం లోపలకు అనుమతించబోమని సీపీ తెలిపారు. ఈసారీ ఇయర్ ఫోన్లను అనుమతిస్తున్నట్టు స్పష్టం చేశారు. మహిళలకు పెద్దసైజు గల పర్సుల అనుమతి లేదన్నారు. ల్యాప్‌టాప్‌లు, కెమెరాలు, అగ్గిపెట్టెలు, బ్యాగ్‌లు, పెన్నులు, సెంట్ బాటిళ్లు, శిరస్త్రానాలు, మంచినీళ్ల సీసాలు స్టేడియం లోపలకు అనుమతించేది లేదని తెలిపారు.

సీఈఓ డాక్టర్ పాండు రంగమూర్తి మాట్లాడుతూ.. బయటి వస్తువులను అనుమతించబోమన్నారు. సెక్యూరిటీ సిబ్బందికి సహకరించాలని కోరారు. ఐపీఎల్ మ్యాచ్‌కు వచ్చే ప్రేక్షకులు, అభిమానులు అధిక శాతం సొంత వాహనాలపై వస్తున్నారని తెలిపారు. భారీ సంఖ్యలో వాహనాలపై వస్తుండటంతో ట్రాఫిక్‌కు ఆటంకం కలుగు తోందన్నారు. ప్రజా రావాణాను ఉపయోగించుకోవాలని కోరారు. ఐపీఎల్ మ్యాచ్ జరగనున్న నేపథ్యంలో మెట్రో, ఆర్టీసీ బస్సులు అర్ధరాత్రి ఒంటి గంట వరకు అందుబాటులో ఉంటాయన్నారు.

# తాడిచెర్ల పిఏసిఎస్ చైర్మన్‌పై వీగిన అవిశ్వాసం



మల్హర్ రావు : మండల కేంద్రమైన తాడిచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ చెప్యాల రామారావు పై కాంగ్రెస్ డైరెక్టర్లు ఇచ్చిన అవిశ్వాస తీర్మానం వీగిపోయినట్లు జిల్లా అధికారి శైలజ పేర్కొన్నారు. మంగళవారం నిర్వహించాల్సిన అవిశ్వాస తీర్మాన సమావేశం అడ్మినిస్ట్రేషన్ కారణమంటూ బుధవారం వాయిదా వేసిన అవిశ్వాస తీర్మాన సమావేశానికి అవిశ్వాస నోటీసు ఇచ్చిన సభ్యులు గైర్హాజర్ కావడంతో ప్రస్తుత చైర్మన్ చెప్యాల రామారావే చైర్మన్ గా పూర్తి బాధ్యతలు నిర్వర్తించనున్నట్లు ఆమె ప్రకటించారు. 2020 ఫిబ్రవరిలో జరిగిన సహకార సంఘం ఎన్నికల్లో 13 మంది డైరెక్టర్లకు ఐదుగురు కాంగ్రెస్, ఎనిమిది మంది బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందగా 8 మంది డైరెక్టర్ల మద్దతుతో చైర్మన్ పదవి చేపట్టిన మల్లారం గ్రామానికి చెందిన చెప్యాల రామారావు పై అవిశ్వాస తీర్మాన నోటీసు ఇచ్చిన డైరెక్టర్లలో వైస్ చైర్మన్ గా పదవి చేపట్టిన మల్కా ప్రకాష్ రావు, డైరెక్టర్ బానోత్ సర్వినాయక్ అనే ఇద్దరు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ డైరెక్టర్లు ఏడుగురు సభ్యులతో అవిశ్వాస తీర్మానానికి నోటీసిచ్చారు. కాగా జిల్లా అధికారి శైలజ ప్రకటించిన అవిశ్వాస తీర్మాన సమావేశానికి కాంగ్రెస్ పార్టీ డైరెక్టర్లు గైర్హాజరు కావడం పట్ల కాంగ్రెస్ పార్టీకి నాయకులకు చంపపేట్లు అయినట్లు పెద్దపల్లి జడ్పీ చైర్మన్, మంథని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పుట్ట మధుకర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ రామారావు, బిఆర్ఎస్ డైరెక్టర్లను అభినందించి,సన్మానించారు.

# అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలను అమలు చేయాలి

**- ప్రజాసంఘాల నాయకులు**



మల్హర్ రావు : అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలైన సబ్సిడీ గ్యాస్,జీరో విద్యుత్ బిల్లు,ఇందిరమ్మ ఇండ్లు తదితర ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల నాయకులు అక్కల బాపు యాదవ్,పీక కిరణ్,దయ్యం పోచయ్య డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని కొయ్యూరు గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన దరఖాస్తులను మండల గ్రామపంచాయతీ కార్యదర్శులు,ప్రయివేటు ఆపరేటర్లు ఆన్లైన్ చేయక పోవడం వల్ల లబ్దిదారులు కరెంట్ సబ్సిడీ, గ్యాస్ సబ్సిడీ కోల్పోయారని ఆరోపించారు. పేద ప్రజలకు ఆరు గ్యారంటీల పేరుతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అమలు చేయాలనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఫిబ్రవరి నెలలో లబ్దిదారుల నుండి పెద్ద ఎత్తున దరఖాస్తులు తీసుకుందని, కాని మండల గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఆపరేటర్ల తప్పిదాలు చేసి దరఖాస్తులను సరిగా ఆన్లైన్ చేయకపోవడం వల్ల లబ్దిదారులు ప్రభుత్వ సబ్సిడి లను కోల్పోయారని మండిపడ్డారు. గ్రామపంచాయతీ కార్యదర్శుల,ఆపరేటర్ల నిర్లక్ష్యం వల్ల లబ్దిదారులు మళ్ళీ దరఖాస్తులు మండల కార్యాలయంలో అందజేయడం వల్ల జిరాక్స్ రవాణా ఖర్చులు భరిస్తూ ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ప్రజా పాలన కాదు ఈ ప్రభుత్వానికి ప్రజలంటే నిర్లక్ష్యమని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గ్రామపంచాయతీ కార్యదర్శులు,ఆపరేటర్లు దరఖాస్తులను ఆన్లైన్ చేయకుండా నిర్లక్ష్యం చేసిన దానిపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. అర్హులైన లబ్దిదారులకు సబ్సిడీ అందెవిధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ లో చేరిన బిఆర్ఎస్ మాజీ సర్పంచ్

ఆర్మూర్ : ఆలూరు మండలంలోని రాంచంద్రాపల్లి కి చెందిన మాజీ సర్పంచ్ గున్నం గంగారాం బుధవారం పట్టణంలోని ఇంచార్జీ పొద్దుటూరి వినయ్ రెడ్డి సమక్షంలో బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. పివిఆర్ భవన్ లో వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తాజా మాజీ ఉప సర్పంచ్ కట్కాం భూపతి, గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్రె సాయన్న, బీఆర్ఎస్ నాయకులు చేరిన వారిలో ఉన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పతకాలకు ఆకర్షితులై పార్టీలో చేరడం అభినందనీయమని వినయ్ రెడ్డి అన్నారు.

# కోదాడ కోర్టులో షార్ట్‌సర్క్యూట్

**- బీరువాలోని పత్రాలు దహనం**



కోదాడరూరల్: సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని కోర్టులో అగ్నిప్రమాదం విషయం మంగళవారం వెలుగుజూసింది. బీరువాలో ఉన్న కోర్టుకు సంబంధించిన వివిధ పత్రాలు కాలిపోయాయి. విద్యుత్‌బోర్డులో జరిగిన షార్ట్ సర్క్యూట్ కారణంగా బోర్డుకు ఆనుకునే బీరువా ఉండటంతో, మంటలు అంటుకొని, లోపల ఉన్న ట్రై పూర్తిగా కాలిపోయింది. పమాదం జరిగిన తీరును ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి ఎన్.శ్యాంసుందర్, పట్టణ సీఐ రాము పరిశీలించారు. మూడ్రోజులు కోర్టు సెలవులు కావడంతో సిబ్బంది మంగళవారం గమనించారు. అంతేగాకుండా బార్ కౌన్సిల్ ఎన్నికలు జరుగుతుండటంతో అటువైపు పరిశీలించకపోవడంతో ఇలా జరిగి ఉండొచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# దేశంలో ఉపాధి తీరుని బట్టబయలు చేసిన సర్వే

న్యూఢిల్లీ : భారతదేశంలో నిరుద్యోగం పెరిగిపోయిందని ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. ఉన్నత విద్యలు అభ్యసించిన యువతకు సైతం సరైన ఉపాధి అవకాశాలు లభించడం లేదని పేర్కొంటున్నాయి.

తాజాగా నిరుద్యోగంలో భారతదేశ యువత వాటా సుమారు 83 శాతం మంది ఉన్నట్లు ఓ సర్వే వెల్లడించింది. మొత్తం నిరుద్యోగ యువతలో సెకండరీ లేదా ఉన్నత విద్య కలిగిన వారి వాటా 2000లో 35.2 శాతం ఉండగా, 20022 నాటికి 65.7 శాతం అంటే రెట్టింపయ్యిందని వెల్లడించింది.

ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ (ఐఎల్ఒ) మరియు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ డెవలప్ మెంట్ (ఐహెచ్‌డి) మంగళవారం ఇండియా ఎంప్లాయ్‌మెంట్ రిపోర్ట్ -2024 విడుదల చేసింది. 2000 మరియు 2019 మధ్య యువత ఉపాధి, నిరుద్యోగం కొంతమేర పెరిగినప్పటికీ.. కొవిడ్ మహమ్మారి సంవత్సరాల్లో క్షీణించిందని ప్రధాన ఆర్థిక సలహాదారు వి. అనంత నాగేశ్వరన్ అధ్యయనంలో పేర్కొన్నారు. దేశంలో విద్యావంతులైన యువకులు నిరుద్యోగాన్ని తీవ్ర స్థాయిలో అనుభవిస్తున్నారని తెలిపారు.

శ్రామిక శక్తి భాగస్వామ్య రేటు (ఎల్ఎఫ్‌పిఆర్), శ్రామిక జనాభా నిష్పత్తి (డబ్ల్యుపిఆర్) 2000 నుండి 2019 మధ్య దీర్ఘకాలిక క్షీణత ఉందని అధ్యయనం పేర్కొన్నప్పటికీ.. 2019 తర్వాత కొంతమేర మెరుగుపడిందని తెలిపింది. రెండు గరిష్ట త్రైమాసికాలను మినహాయించి, కొవిడ్ 19కి ముందు, తర్వాత ఆర్థిక నష్టాలతో ఈ మెరుగుదల సమానంగా ఉందని అధ్యయనం తెలిపింది. అయితే ఆర్థిక మాంద్యం సమయంలో ఉద్యోగాల కల్పనలో మార్పు వృద్ధి అవకాశాల గురించి ప్రశ్నలను లేవనెత్తుతుందని .. దీంతో ఈ మెరుగుదలను జాగ్రత్తగా పరిశీలించాల్సి వుందని సర్వే విడుదల సందర్భంగా అధ్యయనవేత్తలు



తెలిపారు.

ప్రతికూల మెరుగుదల గత రెండు దశాబ్దాలుగా భారతదేశ ఉద్యోగ కథనంలో కార్మిక మార్కెట్ సూచికలలో కొన్ని ప్రతికూల మెరుగుదలలు కనబరిచింది. అయితే దేశంలో ఉపాధి పరిస్థితిని పరిశీలిస్తే.. వ్యవసాయేతర రంగాలలో తగినంత వృద్ధిని కొనసాగించింది. అదే సమయంలో వ్యవసాయ రంగం నుండి కూడా కార్మికులు ఇతర రంగాల్లోకి మళ్లారు. 2018కి ముందు వ్యవసాయేతర రంగాల్లో ఉపాధి, వ్యవసాయ రంగంలో ఉపాధి కంటే అధిక రేటుతో పెరిగిందనేది వాస్తవం. అంటే వ్యవసాయ రంగానికి చెందిన కార్మికులు నిర్మాణ, సేవల రంగాలకు మళ్లినట్లు తెలుస్తోంది.

సుమారు 90 శాతం మంది కార్మికులు (వ్యవసాయేతర) అనధికారిక పనుల్లో ఉన్నారని సర్వే స్పష్టం చేసింది. అయితే 2000 తర్వాత క్రమంగా పెరిగిన సాధారణ శ్రమ వాటా 2018 తర్వాత క్రమంగా క్షీణించింది. ఈ సమయంలో ప్రజల జీవనోపాధి అభద్రతతో ఉందని నివేదిక తెలిపింది. వ్యవసాయేతర, వ్యవస్థీకృత రంగాల్లో సామాజిక రక్షణ చర్యలు కొద్ది శాతం మందికి మాత్రమే అందుబాటులో ఉన్నాయని వెల్లడించింది. "మోసపూరిత కాంట్రాక్టుల (ఉద్యోగిగా కొనసాగినా కాంట్రాక్ట్ కార్మికునిగానే పరిగణించడం) పెరుగుదల ఉందని, అయితే వీటిలో కొద్ది శాతం మందిని మాత్రమే దీర్ఘకాలిక కాంట్రాక్టుల్లోకి తీసుకున్నారని నివేదిక తెలిపింది.

దేశ జనాభాలో యువ శ్రామిక శక్తి భాగస్వామ్యాన్ని పరిశీలిస్తే.. అవసరమైన సాంకేతిక నైపుణ్యాలను కలిగిలేరని తెలిపింది. 75 శాతం మంది యువత అటాచ్‌మెంట్‌లతో ఇమెయిల్ పంపలేరని, 60 శాతం మంది ఫైళ్లను కాపీ, పేస్ట్ చేయలేరని, 90 శాతం మంది స్ప్రెడ్ షీట్‌ను రూపొందించలేరని నివేదిక వెల్లడించింది.

పెరుగుతున్న పురుష, మహిళా కార్మికుల మధ్య అంతరం

నాణ్యమైన ఉపాధి అవకాశాలు లేకపోవడంతో యువత ముఖ్యంగా ఉన్నతవిద్యను అభ్యసించిన వారు అత్యధిక స్థాయిలో నిరుద్యోగంలో ఉన్నారని నివేదిక పేర్కొంది. మరోవైపు తక్కువ వేతనాలకు మహిళా శ్రామిక శక్తి అందుబాటులో ఉంటడంతో .. దేశ కార్మిక రంగంలో కూడా గణనీయమైన లింగ అంతరాన్ని సవాళ్లను ఎదుర్కొంటోంది. ఉన్నత విద్యావంతులు అందుబాటులో ఉన్న తక్కువ వేతనంతో కూడిన ఉద్యోగాలను స్వీకరించేందుకు ముందుకు రారని, మంచి ఉపాధి అవకాశాల కోసం వేచి చూస్తుంటారని నివేదకి స్పష్టం చేసింది. "యువతీ యువకులలో ముఖ్యంగా ఉన్నత విద్యావంతుల్లో నిరుద్యోగ సవాలు అపారమైనది" అని నివేదిక అభివర్ణించింది.

పెరుగుతున్న సామాజిక అసమానతలునిశ్చయాత్మక చర్యలు, విధానాలు ఉన్నప్పటికీ.. షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు మెరుగైన ఉద్యోగాలు పొందడంలో ఇప్పటికీ వెనుకబడి ఉన్నారని నివేదిక స్పష్టం చేసింది. షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు ఆర్థిక అవసరాల కారణంగా శ్రామిక శక్తి వైపు మళ్లుతున్నారు. తక్కువ వేతనంతో కూడిన తాత్కాలిక పనులు, అనధికారిక ఉపాధి రంగాల వైపు మళ్లుతున్నారని పేర్కొంది.

# పరిశుభ్రమైన నీరు అందించాలి



## - ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ నయూమ్

జుక్కల్ : పరుశుభ్రమైన నీటిని అందించే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని జుక్కల్ ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ నయూమ్ అన్నారు. బుదువారం నాడు మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో శ్రీనివాస్ , ఉపాదీహామీ ఈసీ స్వామీ దాస్ అధ్యక్షతన ముఖ్యంగా గ్రామ పంచాయతిల కార్యదర్శులతో పరిశుభ్రనైన త్రాగునీరు అందించే విదంగా చర్యలు. నీటీ సమస్యలు గర్తించి వెంటనే చర్యలు చేపట్టేలా చర్యలు, వాటర్ ట్యాంకుల క్లోరినేషన్, నిత్యం నీటిని పరిక్షలు చేసి నివేదికలు సంభందిత శాఖ అధికారులకు సమాచారం అందించడం వంటి అంశాల పైన సుదీర్ఘంగా సమావేశంలో చర్చించినారు. అనంతరం పరిష్కారం కోరకు తమ దృష్టికి తేవాలని సంభందిత శాఖ అధికారులకు విషయాలు అందించాలని పరిష్కరుస్తామని కార్యదర్శులకు సూచించారు. నీటీ టెస్ట్ కిట్ లను ముఖ్యంగా జీపీల కార్యగర్శులకు వాడే విదానం పైన అవగాహన కల్పించి , కిట్ లను అన్ని జీపీల సెక్రట్రిలకు అందించారు. కార్యక్రమంలో ఎంపిడివో శ్రీనివాస్ , ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ నయూమ్, ఉపాదీహామీ ఈసీ స్వామీ దాస్, జీపీ కార్యదర్శులు, సిబ్బంది తదితరలులు పాల్గోన్నారు.

# తెలంగాణలో పురుషుల కంటే మహిళా ఓటర్లే ఎక్కువ

సార్వత్రిక ఎన్నికల సమరానికి అంతా సిద్ధమయ్యారు. ఈ ఏడాది దేశంలో సార్వత్రిక ఎన్నికలకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను ఎన్నికల సంఘం చకచకా చేసేస్తోంది.

ఇప్పటికే మొదటి విడత ప్రక్రియ ప్రారంభమైంది. ఏప్రిల్, మే నెలల్లో ఏడు విడతల్లో పోలింగ్ నిర్వహించి... జూన్ 4న ఫలితాలు వెల్లడించనున్నారు. ఈ నేపథ్యంలోనే దేశంలోని రాజకీయ పార్టీలు సమాయత్తమయ్యాయి. అటు ముచ్చటగా మూడోసారి అధికారంలో రావాలని ఎన్డీయే వ్యూహాలు రచిస్తుంటే... ఎలాగైనా ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఇండియా కూటమి ప్లాన్ చేస్తుంది. ఇక ఎన్నికల సంఘం తన పనిలో తాను నిమగ్నమైపోయింది. ఓటర్ల జాబితాను రాష్ట్రాల వారీగా విడుదల చేస్తోంది. తెలంగాణ ఓటర్ల జాబితాను ఎన్నికల సంఘం ఫైనల్ చేసింది. ఎన్నికల తుది జాబితాను ఈసీ ప్రకటించారు. 17 పార్లమెంట్ సెగ్మెంట్‌లలోని ఓటర్ల వివరాలను అప్‌డేట్ చేసి తాజా వివరాలను అధికారులు వెల్లడించారు. తెలంగాణలో 3 కోట్ల 30 లక్షల 13 వేల 318 మంది ఓటర్లు ఉంటే... ఇందులో మహిళలు కోటి 65 లక్షల 95 వేల 896 మంది, పురుషులు కోటి 64 లక్షల 14 వేల 693 మంది, 2 వేల 729 మంది ఇతరులు ఉన్నారు. తొలితరం ఓటర్లు 8 లక్షల 72 వేల 116 మంది నమోదు అ య్యారు. ఇప్పటివరకు తయారైన ముసాయిదా ఓటర్ల జాబితాలో అడ్రస్ మార్చుకోవాలనుకునే వారికి వచ్చే నెల 15 వరకు వెసులుబాటు కల్పించారు.

తెలంగాణ ఓటర్లలో పురుషుల కంటే మహిళలే ఎక్కువగా ఉన్నారు. సుమారు లక్షా 81 వేల మంది అధికంగా ఉన్నారు. దీంతో పార్టీలు మహిళలను దృష్టిలో పెట్టుకుని పథకాలను రచిస్తున్నాయి. ఎన్నికల మేనిఫెస్టోలు సాధారణంగా పోటీ చేసే పార్టీల మధ్య విభిన్నంగా ఉంటాయి. కానీ ఇటీవలి సంవత్సరాలలో, పోల్ మేనిఫెస్టోలు ఒక అంశం స్పష్టంగా కనిపిస్తోంది. మహిళా ఓటర్ల సంఖ్య పెరుగుతుండటంతో వారిని దృష్టిలో పెట్టుకుంటున్నాయి పార్టీలు. మహిళలు తక్కువగా ఉన్న నియోజకవర్గాల్లో సైతం ఓటింగ్‌లో పాల్గొనేవారు మగువలే ఎక్కువగా ఉంటున్నారు. దీంతో మహిళా కేంద్రీకృత సంక్షేమ కార్యక్రమాలను పార్టీలు ప్రవేశపెడుతున్నాయి. తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ 14 ఎంపీ సీట్లు గెలవడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఆరు గ్యారెంటీలతో అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లిన కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. సంక్షేమ పథకాల్లో మహిళలే టార్గెట్‌గా పెట్టుకున్న కాంగ్రెస్.... వారి ఓట్లపైనే లోక్‌సభ ఎన్నికల్లోనూ ఎక్కువగా ఫోకస్ పెట్టింది. తొలి గ్యారంటీగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో అమలు చేసిన అన్ని స్కీమ్ లలో ప్రధాన లబ్ధిదారులు మహిళలే. ఇందులో ఆర్టీసీ బస్సుల్లో ఫ్రీ జర్నీ, సబ్సిడీతో గ్యాస్ సిలిండర్, మహిళా సంఘాలకు ఉచిత బీమా, మహిళ పేరుతో ఇందిరమ్మ ఇళ్లు, ఇలా ప్రతి స్కీంలో మహిళలే భాగస్వామ్యులను చేశారు. ఈ నేపథ్యంలో మహిళల ఓట్లలో మెజారిటీ కాంగ్రెస్‌కు పడేలా ప్రచార వ్యూహం రెడీ చేస్తున్నట్లు సమాచారం. తెలంగాణలో గతంలో కంటే ఎక్కువగా సీట్లు సాధించిన బీజేపీ లోక్‌సభ ఎన్నికల్లో గణనీయంగా అభ్యర్థులను గెలిపించుకునేందుకు వ్యూహాలు రచిస్తోంది. ఇప్పటికే 17 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన కమలం పార్టీ... అందులో ఇద్దరు మహిళలకు అవకాశం కల్పించారు. ఇప్పటికే మహిళా రిజర్వేషన్ బిల్లును తీసుకొచ్చింది బీజేపీ. లోక్‌సభ ఎన్నికల్లో దాన్ని ప్రచార అస్త్రంగా మలుచుకునే అవకాశం ఉంది. దీంతో పాటు భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమాన్ని సైతం ప్రచారంలో వినియోగించుకోనున్నారు. మహిళల ఆత్మగౌరవం కాపాడామంటూ ప్రతి ఇంట్లో టాయిలెట్ల



నిర్మాణం చేపట్టిన కేంద్రంలోని బీజేపీ సర్కార్ ఆ విషయాన్ని సైతం ప్రజల్లోకి తీసుకెళ్లనుంది. తెలంగాణలో అధికారంలో కోల్పోయిన బీఆర్ఎస్ ఈ ఎన్నికల్లో ఎలాగైనా మెజారిటీ స్థానాల్లో గెలిచేందుకు ప్లాన్ చేస్తుంది. 17 లోక్‌సభ స్థానాల్లో వరంగల్, మహబూబాబాద్ ఎంపీ టికెట్లను మహిళలకు కేటాయించింది. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలంటూ అప్పట్లో జంతర్ మంతర్ వద్ద ఎమ్మెల్సీ కవిత ధర్నా చేశారు.

కవిత ధర్నా తర్వాతే కేంద్రంలోని బీజేపీ మహిళా రిజర్వేషన్లీసుకు వచ్చిందన్న ప్రచారాన్ని బీఆర్ఎస్ చేసుకుంటుంది. వీటితో పాటు గతంలో బీఆర్ఎస్ పార్టీ అమలు చేసిన కల్యాణ లక్ష్మి, వితంతు పింఛన్ వంటి అంశాలను సైతం ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రచారం చేసుకోనంది. గతం కంటే భిన్నంగా పార్టీలు తమ మేనిఫెస్టోను తయారు చేస్తున్నాయి. మహిళా ఓటర్లనే లక్ష్యంగా చేసుకుని గతంలో తాము ఏం చేశాము... భవిష్యత్తులో ఏం చేస్తామనే విషయాన్ని ప్రజలకు వివరించనున్నాయి. తెలంగాణలో మహిళా ఓటర్లు సైతం ఎక్కువగా ఉండటంతో ఆ మేరకు హామీలు సైతం ఇవ్వనున్నాయి పార్టీలు.

# స్ట్రాంగ్ రూమ్ పరిసరాలను పరిశీలించిన అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి



మద్నూర్ : మద్నూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఎన్నికల సామాగ్రి ఈవీఎంలను భద్రపరిచే ప్రాంతాన్ని జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోనీ జుక్కల్ నియోజకవర్గం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి డి శ్రీనివాస్ రెడ్డి బుధవారం నాడు పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవీఎంలను ఎన్నికల సామాగ్రినీ ఎన్నికల సిబ్బందికి పంపిణీ చేసే ప్రాంతం పరిసరాలను పరిశీలించి సూచనలు చేశారు. ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల తో మద్నూర్ మండల తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొన్నారు. అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి వెంట తహసిల్దార్ ఎం.డీ ముజిబ్, సర్వేయర్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపారులను బెదిరించి డబ్బులు దండుకున్నారు

- వీరిని మరింతగా విచారించాలి
- కోర్టుకు తెలిపిన పంజాగుట్ట పోలీసులు
- ముగ్గురు అధికారుల కస్టడీ పిటిషన్ నేటికి వాయిదా
- ప్రతి జిల్లాలో ఫోన్ ట్యాపింగ్ బాధితులున్నారు
- విచారణ జరపండి : డీజీపీకి కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం ఫిర్యాదు

మహబూబ్‌నగర్ : రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రయివేటు వ్యాపారులనూ బెదిరించి ముగ్గురు పోలీసు అధికారులు భారీ మొత్తంలో డబ్బులను దండుకున్నారనీ, వారిని మరింత లోతుగా విచారించటానికి తమ కస్టడీకి ఇవ్వాలని పంజాగుట్ట పోలీసులు నాంపల్లి కోర్టులో మంగళవారం పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసులో నిందితులైన డీఎస్పీ ప్రణీత్‌రావు, అదనపు ఎస్పీలు బుజంగరావు, తిరుపతన్నలు చంచల్‌గూడ జైలులో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న విషయం తెలిసిందే. కాగా, ఈ ముగ్గురిని తదుపరి విచారణ కోసం వారం రోజుల పాటు తమ కస్టడీకి ఇవ్వాలంటూ కేసు దర్యాప్తు జరుపుతున్న పంజాగుట్ట పోలీసులు..

న్యాయమూర్తిని కోరారు. ప్రతిపక్ష రాజకీయ ప్రముఖుల ఫోన్లతో పాటు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, బంగారు వ్యాపారుల ఫోన్లను అనేకం వీరు ట్యాపింగ్ చేసి చివరకు బెదిరింపులకూ పాల్పడ్డారని పంజాగుట్ట పోలీసులు కోర్టుకు తెలిపారు. అయితే, దీనికి సంబంధించి కౌంటర్ దాఖలు చేయటానికి తమకు సమయం కావాలని నిందితుల తరపు న్యాయవాదులు కోర్టును కోరటంతో బుధవారానికి విచారణను న్యాయమూర్తి వాయిదా వేశారు.

దర్యాప్తును సాగిస్తున్న స్పెషల్ టీమ్ పోలీసులు ఈ ముగ్గురిని తదుపరి విచారించటానికి అవసరమైన ప్రశ్నావళిని సిద్ధం చేసుకుంటున్నారు. కాగా, ఫోన్‌ట్యాపింగ్‌కు అవసరమై ఆధునిక పరికరాలను విదేశాల నుంచి తేవటంలో ఒక ఎమ్మెల్సీ కూడా ఇందులో కీలక పాత్ర వహించినట్టు దర్యాప్తు అధికారుల దృష్టికి వచ్చినట్టు తెలిసింది. అదే సమయంలో, ఈ అధికారుల నుంచి తామెదుర్కొన్న బాధలను కొందరు వ్యాపారులు మౌఖికంగా పోలీసు అధికారుల దృష్టికి తీసుకొచ్చినట్టు తెలిసింది. అయితే, వాటిపై ఫిర్యాదు చేస్తే తప్పకుండా దర్యాప్తు చేసి న్యాయం చేస్తామని స్పెషల్ టీమ్ అధికారులు హామీ ఇచ్చినట్టు సమాచారం.



కాగా, ఈ ఫోన్ ట్యాపింగ్ వలన ఇబ్బందులను ఎదుర్కొన్న బాధితులు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నారనీ, వాటిని సమగ్రంగా విచారించటానికి పటిష్టమైన విచారణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని మహబూబ్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి.. డీజీపీ డాక్టర్ రవి గుప్తాను కలిసి ఫిర్యాదు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో తాను కూడా బాధితుడినేనని ఆయన చెప్పారు. ఒక కుట్రపూరితంగా జరిగిన ఈ ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారంలో అప్పటి ప్రతిపక్ష రాజకీయ ప్రముఖులేగాక అనేక మంది వ్యాపారులు, ప్రముఖులు కూడా ఇబ్బందులు పడ్డారని ఆయన వివరించారు. ఈ ఫోన్ ట్యాపింగ్ వెనక పోలీసు అధికారులకు దిశా నిర్దేశం చేసింది అప్పటి ప్రభుత్వ పెద్దలేననీ, ఈ నేరానికి పాల్పడ్డవారెవరిని కూడా వదలకూడదని ఆయన డీజీపీని కోరారు. ఈ విషయంలో సమగ్రంగా విచారణ జరిపించి, బాధితులకు న్యాయం చేస్తామని డీజీపీ హామీ ఇచ్చినట్టు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

ఫోన్‌ట్యాపింగ్ ద్వారా బెదిరింపులకు పాల్పడి అనేక మంది వ్యాపారుల నుంచి కోట్ల రూపాయలను నిందిత అధికారులు దండుకున్నారనే ఆరోపణలపై రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) కూడా దృష్టిని సారించినట్టు తెలిసింది. అప్పటి స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో(ఎస్ఐబీ) ఐజీ ప్రభాకర్‌రావు ఇచ్చిన ఫోన్ నెంబర్లే గాక.. ప్రయివేటు వ్యక్తులు, మరికొందరు రాజకీయ నాయకులు కూడా ఇచ్చిన ఫోన్ నెంబర్లను ట్యాప్ చేయటం ద్వారా భారీ మొత్తంలో అక్రమార్జనకు వీరు పాల్పడినట్టు ఏసీబీ అనుమానిస్తున్నది.

ఈ నేపథ్యంలో ఏసీబీ నుంచి కొందరు అధికారులను ఈ దిశగా అంతర్గత సమాచార సేకరణ కోసం రంగంలోకి దింపినట్టు తెలిసింది. నిందితుల్లో ఒకరైన అదనపు ఎస్పీ బుజంగరావు తాను ఎస్పైగా ఉన్నప్పటి నుంచి అదనపు ఎస్పీగా పదోన్నతి పొందే వరకు వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వర్తించిన సందర్భంగా అమాయకులను బెదిరించి భూకబ్జాలకు పాల్పడినట్టుగా కూడా ఆరోపణలు ఉన్నతాధికారుల దృష్టికి వచ్చాయి. నాచారం, వనస్థలిపురం, మాదాపూర్, కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వర్తించినపుడు ఈ భూకబ్జాలకు పాల్పడినట్టుగా పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందుతున్నట్టు తెలుస్తున్నది. భువనగిరిలో పని చేస్తున్నపుడు గ్యాంగ్‌స్టర్ నయీమ్ కబ్జాకు పాల్పడ్డ కొన్ని భూములలో కూడా బుజంగరావు తన హస్తలాఘవం ప్రదర్శించి సొంతం చేసుకున్నట్టు కూడా పోలీసు ఉన్నతాధికారులకు సమాచారం ఉన్నట్టు తెలుస్తున్నది.

# కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ మాజీ సర్పంచ్



ఆర్మూర్ : ఆలూరు మండలంలోని రాంచంద్రాపల్లి కి చెందిన మాజీ సర్పంచ్ గున్నం గంగారాం బుధవారం పట్టణంలోని ఇంచార్జ్ పొద్దుటూరి వినయ్ రెడ్డి సమక్షంలో బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. పివిఆర్ భవన్ లో వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తాజా మాజీ ఉప సర్పంచ్ కట్కాం భూపతి, గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్రె సాయన్న, బీఆర్ఎస్ నాయకులు చేరిన వారిలో ఉన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పతకాలకు ఆకర్షితులై పార్టీలో చేరడం అభినందనీయమని వినయ్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో గుత్ప తాజామాజీ సర్పంచ్ గంట చిన్నయ్య, ఎన్ఎస్ యూఐ అర్మూర్ నియోజకవర్గ అధ్యక్షుడు శశికుమార్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# క్రేజీ టాక్.. పృథ్వీరాజ్ సుకుమారన్ డైరెక్షన్‌లో బాలకృష్ణ ..?



భారత చలన చిత్ర పరిశ్రమలో ఉన్న మోస్ట్ టాలెంటెడ్ యాక్టర్ల జాబితాలో టాప్‌లో ఉంటాడు పృథ్వీరాజ్ సుకుమారన్
ఈ మాలీవుడ్ స్టార్ హీరో నటించిన The Goat Life మార్చి 28న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో భాగంగా ఇంటర్వ్యూలు ఇస్తున్నాడు. తాజా చిట్‌చాట్లో పృథ్వీరాజ్ సుకుమారన్ చేసిన కామెంట్స్ టాలీవుడ్ మూవీ లవర్స్‌ను ఫుల్ ఖుషీ చేస్తున్నాయి.

టాలీవుడ్‌లో ఎవరిని డైరెక్ట్ చేయాలనుందని అడిగితే.. తనకు ప్రభాస్, బాలకృష్ణ తో కలిసి పని చేయాలనుందని చెప్పాడు. బాలకృష్ణతో పనిచేయడంపై మాట్లాడుతూ.. బాలకృష్ణను రియలిస్టిక్ సినిమాలో చూడాలని అనుకుంటున్నా. ఇది రెగ్యులర్ కమర్షియల్ సినిమాలా ఉండకుండా.. రియలిస్టిక్ మలయాళీ కమర్షియల్ సినిమాగా బ్రో డాడీ లైన్‌లో ఉండాలి. బాలకృష్ణ సార్ సాధారణంగా భారీ కమర్షియల్ సినిమాలను చేస్తుంటారు. నేనిటీవలే ఆయనతో చర్చించానని చెప్పుకొచ్చాడు పృథ్వీరాజ్ సుకుమారన్.

మరి బాలయ్యకు పృథ్వీరాజ్ సుకుమారన్ కథ ఏమైనా చెప్పాడా..? రాబోయే రోజుల్లో బాలయ్య-పృథ్వీరాజ్ కాంబినేషన్ వర్కవుట్ అవుతుందా..? అనేది తెలియాలంటే కొంతకాలం ఆగాలి. బాలకృష్ణ అద్భుతమైన నటుడని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. కొంతమంది దర్శకులు మాత్రమే ఆయనలోని మరో యాంగిల్‌ను చూపించగలుగుతారు. ఒకవేళ పృథ్వీరాజ్-బాలయ్య కాంబో సెట్ అయితే ఖచ్చితంగా అది అఖండను మించిన భారీ హిట్టవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రస్తుతం బాలకృష్ణ బాబీ డైరెక్షన్‌లో ఎన్‌బీకే 109లో నటిస్తుండగా.. షూటింగ్‌తో బిజీగా ఉన్నాడు.

# నీటి కొరతకు చెక్ పెట్టేందుకు మెగాస్టార్ చిరంజీవి ఏం చేశాడో చూడండి..!

సినిమాలతో వినోదాన్ని అందించడమే కాదు.. సామాజిక సేవలో కూడా ఎప్పుడు ముందుండే హీరోల్లో టాప్‌లో ఉంటాడు మెగాస్టార్ చిరంజీవి కొంతకాలంగా కర్ణాటక రాజధాని బెంగళూరులో నీటి కొరత ఏర్పడుతున్న విషయం తెలిసిందే. రానున్న రోజుల్లో హైదరాబాద్‌లో కూడా ఇలాంటి పరిస్థితులు ఏర్పడవచ్చంటూ ఇప్పటికే నెట్టింట వార్తలు రౌండప్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో నీటి కొరతను అధిగమించేందుకు ఏం చేయాలో తనవంతు ప్రయత్నంలా కొన్ని ఫొటోలతో సందేశాన్ని షేర్ చేసుకున్నాడు చిరు.

నీరు అత్యంత విలువైన వస్తువు అని మనందరికీ తెలుసు. నీటి కొరత రోజువారీ జీవితాన్ని కష్టతరం చేస్తుంది. నేడు బెంగళూరులో నీటి కొరత ఏర్పడవచ్చు. రేపు ఇలా ఎక్కడైనా జరగవచ్చు. అందువల్ల నీటి సంరక్షణకు తోడ్పడే గుంతలు, బావులను నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పేందుకు ఈ విషయాన్ని అందరితో షేర్ చేసుకోవాలనుకుంటున్నా. బెంగుళూరులోని నా ఫామ్ హౌస్ కోసం నీటి కొరతను అధిగమించేందుకు నేను చేసిన పనులను మీతో పంచుకుంటున్నా. ఉపరితల నీటి ప్రవాహాన్ని నిర్దేశించడానికి తగిన ఎత్తులో స్థలం అంతలా నిర్దేశిత పాయింట్ల వద్ద 20-36 అడుగుల లోతు రీఛార్జ్ బావులు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి బావిలో వడపోత వ్యవస్థ ఉంటుంది. వివిధ కంకరలతో వేసిన సిల్ట్ ట్రాప్ గుండా రాతి పరిమాణాలు, ఇసుక, పొరల మీదుగా నీరు వెళ్లేందుకు వీలుగా ఉంటుంది.



రీఛార్జ్ వెల్ - రీఛార్జ్ పిట్‌తో పోలిస్తే ఎక్కువ నీటిని నిల్వ చేస్తుంది. ఇలా చేయడానికి నేను పెర్మాకల్చర్ సూత్రాలను అమలు చేసా. పెర్మాకల్చర్ పర్యావరణాన్ని పునరుజ్జీవింపజేసే వృత్తాకార సూత్రంపై పనిచేస్తుంది. పెర్మాకల్చర్ ప్రధాన ఫలితం నీటి డిమాండ్ తగ్గడం.నేల నుండి బాష్పీభవన నష్టాన్ని తగ్గించే తోటను ఉపయోగించి తగిన గ్రౌండ్ కవర్‌తోపాటు చనిపోయిన ఆకులు, చెక్క ముక్కలను ఉపయోగించి కప్పడం ద్వారా ఇది సాధ్యపడుతుంది. ఇలా చేయడం ద్వారా మనం నీటిని సంరక్షించడమే కాదు.. వర్షపు నీటి సంరక్షణను మెరుగుపరచవచ్చు . పర్యావరణ అనుకూల గృహాలను నిర్మించవచ్చు. ఈ ఫొటోలను చూడండి.. అంటూ సుదీర్ఘ సందేశాన్ని అందరితో పంచుకున్నాడు.

# నాని-శ్రీకాంత్ ఓదెల కాంబో రిపీట్.. దసరా సీక్వెల్ రాబోతుందా..?



టాలీవుడ్ న్యాచురల్ స్టార్ నాని కాంపౌండ్ నుంచి వచ్చిన మాస్ ఎంటర్‌టైనర్ దసరా మార్చి 30న ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు రాబట్టి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచింది. సింగరేణి ప్రాంతంలోని వీర్లపల్లి గ్రామంలో జరిగే స్టోరీతో పక్కా తెలంగాణ రూరల్ బ్యాక్ డ్రాప్‌లో సాగే ఈ చిత్రం నిర్మాతలకు కాసుల వర్షం కురిపించింది. గ్లోబల్ బాక్సాఫీస్ వద్ద రూ.100 కోట్లకుపైగా గ్రాస్ సాధించింది.

విలేజ్ డ్రామా నేపథ్యంలో వచ్చిన ఈ ప్రాజెక్ట్‌కు సీక్వెల్ ప్లాన్ జరుగుతోందన్న వార్త ఒకటి నెట్టింట హల్ చల్ చేస్తోంది. నాని-శ్రీకాంత్ ఓదెల కాంబోమరోసారి సీక్వెల్‌కు రెడీ అవుతుందన్నట్టు వార్తలు ఊపందుకుంటుండగా.. ఫస్ట్ పార్టులో కథకు పర్‌ఫెక్ట్ ముగింపు ఉన్న నేపథ్యంలో మరి సీక్వెల్ ఎలా సాధ్యమవుతుందని చర్చించుకుంటున్నారు సినీ జనాలు. మరి ఇది సీక్వెల్ కాకుండా దసరా 2గా కొత్త సబ్జెక్టుతో వస్తుందేమో చూడాలి.

నాని ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడు. వీటిలో వివేక్ ఆత్రేయ డైరెక్షన్‌లో యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో వస్తున్న సరిపోదా శనివారం ఒకటి. షూటింగ్ దశలో ఉంది. మరోవైపు బలగం డైరెక్టర్ వేణు యెల్దండి దర్శకత్వంలో కూడా ఓ సినిమా చేస్తున్నాడు. ఈ చిత్రానికి ఎల్లమ్మ టైటిల్ ఫైనల్ చేశారు. ఒకవేళ దసరా 2 కనుక వస్తే ఈ రెండు సినిమాల తర్వాతే అవకాశముంటుంది. మరి రానున్న రోజుల్లో ఈ క్రేజీ సీక్వెల్‌పై ఏదైనా క్లారిటీ వస్తుందేమో చూడాలి.

# నటనలో సెకండ్ ఇన్నింగ్స్‌కి రెడీ

నటనలో సెకండ్ ఇన్నింగ్స్‌కి రెడీ'పెళ్లాం ఊరెళితే, ఇంద్ర' వంటి సూపర్ హిట్ చిత్రాల్లో కీలక పాత్రల్లో నటించి గుర్తింపు తెచ్చుకున్న నటి ప్రశాంతి హారతి. నటిగా తన కెరీర్‌లో సుదీర్ఘ విరామం వచ్చింది. ఇప్పటికీ తనకు యాక్టింగ్ మీద ప్యాషన్ తగ్గలేదని, ఆ ప్యాషన్‌తోనే మళ్లీ టాలీవుడ్‌కు రావాలని అనుకుంటున్నానని మంగళవారం ఆమె మీడియాతో తెలిపారు. 'శ్రీనివాసరెడ్డి డైరెక్ట్ చేసిన 'ఫిబ్రవరి 14 నెక్లెస్ రోడ్' సినిమాతో హీరోయిన్‌గా పరిచయం అయ్యాను. ఆ తర్వాత మణిశర్మ 'రూపాయి' చిత్రంలో నటించాను. బాలాజీ టెలీ ఫిలింస్ వారి సీరియల్స్‌లో నటించే అవకాశాలు రావడంతో ముంబై వెళ్లాను. ఆ తర్వాత 'ఇంద్ర' సినిమా కోసం అడిగారు. ఆ చిత్రంలో నటించాను. పెళ్లయ్యాక మా వారితో యూఎస్ వెళ్లాను. అక్కడ ఓంకార అనే కూచిపూడి డ్యాన్స్ స్కూల్ ప్రారంభించాను. మా పాప తాన్య నా దగ్గరే కూచిపూడి డ్యాన్స్ నేర్చుకుంది. మా పాప తాన్యతో తెలుగింటి సంస్కృతి పేరుతో మ్యూజిక్ వీడియో రూపొందించాం. ఈ మ్యూజిక్ వీడియోకు దర్శకుడు వీఎన్ ఆదిత్య కాన్సెప్ట్ తయారుచేసి రూపొందించారు. దానికి మంచి స్పందన లభించింది. మా పాప



తాన్యకు 16 ఏండ్లు. తన ఏజ్‌కు తగిన మంచి అవకాశం వస్తే సినిమా ఇండస్ట్రీకి పంపేందుకు మా ఫ్యామిలీకి అభ్యంతరం లేదు. అలాగే మంచి పాత్రలొస్తే సినిమాలైనా, వెబ్‌సిరీస్‌ల్లోనైనా నటించటానికి రెడీ' అని అన్నారు.

# తెలుగులోనూ మంజుమ్మల్ బాయ్స్



తెలుగులోనూ మంజుమ్మల్ బాయ్స్2006లో జరిగిన ఒక యదార్థ సంఘటన స్ఫూర్తితో కొచ్చికి చెందిన కొంతమంది స్నేహితుల కథను అద్భుతంగా చూపించిన మలయాళ సర్వైవల్ థ్రిల్లర్ 'మంజుమ్మల్ బాయ్స్'. ప్రపంచ మార్కెట్‌లో రూ.200 కోట్లను సంపాదించిన మొదటి మలయాళ చిత్రంగా చరిత్ర సృష్టించిన ఈ చిత్రానికి చిదంబరం ఎస్ పొదువల్ దర్శకత్వం వహించారు. సౌబిన్ షాహిర్, గణపతి, ఖలీద్ రెహమాన్, శ్రీనాథ్ భాసి ప్రధాన పాత్రలు పోషించిన ఈ చిత్రం మలయాళ ప్రేక్షకులనే కాదు ఇతర భాషా ప్రేక్షకులను అలరించి, అద్భుతమైన ఆదరణను పొందింది. ఈ ఇండియన్ బాక్సాఫీస్ సెన్సేషన్‌ను పాన్ ఇండియా ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తోంది. తెలుగు హక్కులను సొంతం చేసుకున్న మైత్రీ మూవీ మేకర్స్ ప్రొడక్షన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఇప్పుడీ చిత్రాన్ని సమ్మర్ స్పెషల్‌గా ఏప్రిల్ 6న ఏపీ, తెలంగాణలో విడుదల చేయనున్నట్లు అనౌన్స్ చేసింది. 2006లో కొడైకెనాల్‌లోని గుణాకేవ్‌లో చిక్కుకున్న తమ స్నేహితుడిని రక్షించిన ఎర్నాకులం మంజుమ్మల్ యువకుల నిజమైన అనుభవం ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రానికి బాబు షాహిర్, సౌబిన్ షాహిర్, షాన్ ఆంటోని, నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి నిర్మాతలు.

# ఆ నమ్మకమే నడిపించింది

ఆ నమ్మకమే నడిపించిందిహీరో పృథ్వీరాజ్ సుకుమారన్ నటించిన 'ది గోట్ లైఫ్' (ఆడు జీవితం) సినిమా ఈ నెల 28న పాన్ ఇండియా స్థాయిలో మలయాళంతో పాటు హిందీ, తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ సినిమాను బెన్యామిన్ రాసిన గోట్ డేస్ నవల ఆధారంగా అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ బ్లెస్సీ రూపొందించారు. విజువల్ రొమాన్స్ బ్యానర్ ఈ సినిమాను నిర్మించింది. మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ఈ సినిమాను తెలుగు స్టేట్స్ లో రిలీజ్ చేస్తోంది. ఈ సినిమాతో 16 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణం చేసిన హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ మూవీ రిలీజ్ సందర్భంగా మీడియాతో పలు విశేషాలను షేర్ చేసుకున్నారు. వాస్తవ కథతో ఈ సినిమాను తెరకెక్కించారు దర్శకుడు బ్లెస్సీ. 90వ దశకంలో జీవనోపాధి కోసం గల్ఫ్ దేశాలకు వలస వెళ్లిన నజీబ్ అనే వ్యక్తి జీవిత కథ ఈ సినిమాకు ఆధారం. నజీబ్ ఎడారిలో సాగించిన ప్రయాణంలో ఎదుర్కొన్న కష్టాలను వివరిస్తూ గోట్ డేస్ అనే పుస్తకాన్ని బెన్యామిన్ రాశారు. కేరళలో అనూహ్య పాఠక ఆదరణ పొందిన ఈ పుస్తకం రైట్స్ కోసం మలయాళ సినీ పరిశ్రమలో ప్రతి స్టార్ హీరో, దర్శక, నిర్మాతలు పోటీ పడ్డారు. ఆ హక్కులను మా డైరెక్టర్ బ్లెస్సీ దక్కించుకున్నారు. అప్పుడు ఈ ప్రాజెక్ట్‌తో 2008లో బ్లెస్సీ నన్ను సంప్రదించారు.



అలా ఈ సినిమాతో నా జర్నీ మొదలైంది. ఈ సినిమా కోసం 31 కిలోల బరువు తగ్గాను. నజీబ్ ఎడారిలో ఎలాంటి కష్టాలు ఎదుర్కొని ఉంటాడని ఊహించుకుంటూ ఈ క్యారెక్టర్‌లో నటించాను. ఓ మంచి సినిమా చేస్తున్నామనే నమ్మకమే మమ్మల్ని 16 ఏళ్లు సినిమాతో ముందుకు సాగేలా చేసి, ఈ సినిమా రిలీజ్ కలని సాకారం చేసింది.

# నక్షత్రంలా మృణాళ్ ఠాకూర్ మెరుపులు.. ట్రెండింగ్‌లో స్టిల్స్



ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో అగ్ర దర్శకనిర్మాతలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా మారిపోయింది బాలీవుడ్ భామ మృణాళ్ ఠాకూర్ ఈ మరాఠీ ముద్దుగుమ్మ సీతారామం సినిమాతో తెలుగుతోపాటు ఇండియావైడ్‌గా సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది. రీసెంట్‌గా నానితో కలిసి నటించిన హాయ్ నాన్న బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలిచింది. ఎప్పటికప్పుడు కొత్త కొత్త గెటప్స్‌లో హాట్ హాట్ లుక్‌లో కనిపిస్తూ సందడి చేసే ఈ భామ తాజాగా కంప్లీట్ డాటెడ్ బ్లాక్ డ్రెస్‌లో మత్తెక్కించే కండ్లతో హొయలు పోతూ ఫొటోలు దిగింది. బ్యాక్ లుక్‌లో హొయలుపోతూ కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. వాన్ గోహ్ నక్షత్రాలతో చిత్రించిన ప్రపంచంలో.. అంటూ షేర్ చేసుకున్న తాజా లుక్స్ నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి.

ఇటీవలే మృణాళ్ ఠాకూర్ పాపులర్ Exhibit Magazine కోసం కెమెరాకు స్టన్నింగ్ ఫోజులిచ్చిన విషయం తెలిసిందే. బ్లాక్ అండ్ గ్రీన్ కాస్ట్యూమ్స్‌లో మెరిసిపోతున్న మృణాళ్ ఠాకూర్ స్టిల్స్ నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. ఈ భామ ప్రస్తుతం విజయ్ దేవరకొండతో కలిసి ఫ్యామిలీ స్టార్ సినిమాలో నటిస్తోంది. ఈ మూవీ ఏప్రిల్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. మరోవైపు హిందీలో Pooja Meri Jaan లో నటిస్తుండగా.. పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది.

# లగ్జరీ ఇల్లు కొన్న ప్రభాస్.. ఎక్కడంటే..?

పాన్ ఇండియా స్టార్ హీరో ప్రభాస్ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. 'కల్కి 2898 ఏడీ' సినిమా చేస్తున్న ప్రభాస్ ఈ చిత్రం అనంతరం సలార్ 2ను పట్టాలెక్కించనున్నాడు. అయితే ప్రభాస్‌కు సంబంధించి ఒక సాలిడ్ నెట్టింట వైరల్‌గా మారింది. లండన్‌లో విలాసవంతమైన ఓ భవనంను ప్రభాస్ తీసుకున్నట్లు తెలుస్తుంది. ఈ ఇంటిని ప్రభాస్ భారీ మొత్తంలో కొనుగోలు చేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఏదైనా సినిమా షూటింగ్ కానీ.. వెకేషన్స్ కోసం కానీ వెళ్లినప్పుడు ప్రభాస్ ఇంతకుముందు అదే ఇంట్లో ఉండేవాడు అని.. ఇక ఆ ఇల్లు బాగా నచ్చడంతో భారీ మొత్తం చెల్లించి సొంతం చేసుకున్నట్లు తెలుస్తోంది. కాగా దీనిపై ప్రభాస్ నుంచి ఎటువంటి ప్రకటన రాలేదు. సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం కల్కి సినిమా చేస్తుండగా నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్నాడు. సైన్స్ ఫిక్షన్ బ్యాక్‌డ్రాప్‌లో భారీ బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాలో దీపికా పదుకొణె, అమితాబ్ బచ్చన్, దిశా పటానీ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# స్టాండప్ కమెడియన్ మునావర్ ఫరూఖీ అరెస్ట్



బాలీవుడ్ బిగ్‌బాస్ 17 విజేత స్టాండప్ కమెడియన్ మునావర్ ఫరూఖీని ముంబై పోలీసులు అరెస్ట్ చేశారు. ముంబైలోని బోరా బజార్‌లో ఉన్న ఓ హుక్కా పార్లర్‌పై ముంబై పోలీసులు మంగళవారం రాత్రి రైడ్ చేయగా..

ఈ రైడ్‌లో హుక్కా తాగుతున్నట్లు గుర్తించిన 14 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు. అయితే ఈ 14 మందిలో స్టాండప్ కమెడియన్ మునావర్ ఫరూఖీ కూడా ఉన్నారని బుధవారం ఒక అధికారి తెలిపారు. హెర్బల్ హుక్కా ముసుగులో పొగాకు ఆధారిత హుక్కా వాడుతున్నారన్న సమాచారం రావడంతో రైడ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. దీంతో ఫరూఖీపై 'కోట్పా' 2003 చట్టం కింద కేసు నమోదు చేసిన తర్వాత అతడిని విడిచిపెట్టారు.

# రామ్ చరణ్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పవన్ కళ్యాణ్

టాలీవుడ్ నటుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్.. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపాడు. తండ్రికి తగ్గ తనయుడిగా రాణిస్తున్న చరణ్ రానున్న రోజుల్లో మరిన్ని విజయాలను అందుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను అంటూ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు.

'ఆస్కార్ పురస్కారాలు పొందిన చిత్రంలో నటించి గ్లోబల్ స్టార్ స్థాయికి చేరుకున్న రామ్ చరణ్ కు నా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. సంపూర్ణ ఆనందాన్ని సుఖ సంతోషాలను అందించాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. దైవ భక్తి మెండుగా ఉన్న చరణ్ ఎప్పుడూ సానుకూల దృక్పథంతో ఆలోచిస్తాడు. పెద్దలు, అనుభవజ్ఞులపట్ల గౌరవమర్యాదలతో ఉంటాడు. కొత్త విషయాలను నేర్చుకోవడంలో ఒక విద్యార్థిలా నడుచుకుంటాడు. అవే శ్రీరామ రక్షగా నిలుస్తాయి మరింత ఉన్నత



స్థాయికి ఎదగటానికి దోహదపడతాయి. తండ్రికి తగ్గ తనయుడిగా ముందుకు వెళ్తున్న చరణ్- రానున్న రోజుల్లో మరిన్ని విజయాలను అందుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను". ఇట్లు పవన్ కళ్యాణ్ అంటూ పోస్ట్ చేశాడు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**